తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
27- జనవరి
2026
సంపుటి 100
సంచిక 3
వెల రూ. 500

Published From: Hyderabad, Circulated::Hyderabad,Nalgonda,khammam,Rangareddy, Sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,krishna

# వికసిత భారత్ వైపు



ఇప్పుడిదే.. యావత్ దేశ ప్రజల సంకల్పం
రిపబ్లిక్ డే జాతీయ పండుగ మాత్రమే కాదు..
భారత పౌరుల ఆత్మగౌరవ నినాదం
గణతంత్ర వేడుకల్లో ప్రధాని మోదీ
ముచ్చన్నెలతో రెపరెపలాడిన ఢిల్లీ కర్తవ్యపథ్
ఆకట్టుకున్న 'సిందూర్' 'శక్తిబాన్', 'దివ్యాస్త్ర' శకటాలు



న్యూఢిల్లీ, **జనవరి 26 తరంగాలు :** రాజ్యాంగ నిర్మాతల కలలు సాకారం కావాలంటే దేశ ప్రజలందరిలో ఒకే సంకల్పం ఉండాలని, అదే వికసిత భారత్ సంకల్పమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఇప్పుడు యావత్ దేశం వికసిత్ భారత్ వైపు అడుగులు వేస్తోందని ఉద్ఘా టించారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించార అనంతరం కర్తవ్యపథ్?లో నిర్వహించిన పరేడ్?లో ప్రధాని మోదీ మాట్లాడు తూ.. రిపబ్లిక్ డే అనేది కేవలం ఒక జాతీయ పండుగ మాత్రమే కాదని ఇది భారతదేశ ఆత్మగౌరవానికి చిహ్నమని ఆయన పేర్కొన్నారు. ప్రతి పౌరుడిలో ఈ వేడుకలు కొత్త శక్తిని, ఉత్సాహాన్ని నింపాయని పేర్కొ న్నారు. 11 ఏళ్ల నుంచి దేశం అద్భుతమైన ప్రగతిని సాధించిందని వివరించారురాబోయే కాలంలో

వివరాలు2లో..





## పేలుడు పదార్థాల
# కలకలం

రాజస్థాన్‌లో 10,000 కిలోలు స్వాధీనం
నలుగురు నిందితుల అరెస్ట్
రిపబ్లిక్ డే వేళ ఉలిక్కిపడిన దేశం

2 లో



కళ్లకు గంతలు
# కట్టుకున్న స్పీకర్!

ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో ఆయన తీరు అదే..
మున్సిపల్ ఎన్నికల్లో మోసాల కాంగ్రెస్‌కు బుద్ధిచెప్పాలి
రెండేళ్లలో అన్ని వర్గాలను మోసగించిన రేవంత్ సర్కార్
మళ్లీ కేసీఆర్ వస్తేనే పేదలకు న్యాయం
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు

2 లో

## జోడు గుర్రాల్లా
# సంక్షేమం.. వ్యవసాయం

అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ
భిన్నత్వంలో ఏకత్వమే మన ప్రత్యేకత
రాజ్యాంగం మనకు స్వేచ్ఛ, సమానత్వం ప్రసాదించింది: గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ





**హైదరాబాద్, జనవరి 26 తరంగాలు :** : రైజింగ్ తెలంగాణ-- 2047లో భాగంగా ప్రజాప్రభుత్వం సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుతూ.. అభివృద్ధిలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు. రాజ్యాంగం మనకు స్వేచ్ఛ, సమానత్వం ప్రసాదించిందని, భిన్నత్వంలో ఏకత్వం మన ప్రత్యేకత అని చెప్పారు.తెలంగాణ పర్యాటకం77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సోమవారం సికింద్రాబాద్?లోని పరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహించిన వేడుకల్లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గవర్నర్ సాయుధ దళాల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. పోలీస్ బలగాలు, ఎన్సీసీ కేడెట్లు నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్.. వేడుకల్లో

వివరాలు2లో..


## హిందూయేతరులపై నిషేధం



2 లో

## భక్తజన సంద్రం మేడారం

ముందస్తు మొక్కులకు తరలివచ్చిన భక్తులు



2 లో

# సాంకేతికతతో ఉద్యోగులపై పనిభారం తగ్గించండి

ఆర్‌టిజిఎస్ సమీక్షలో సిఎం చంద్రబాబు



అమరావతి **జనవరి 26 తరంగాలు :** పాలనలో సాంకేతికతను విస్తృతంగా వినియోగించి క్షేత్రస్థాయి ఉద్యోగులపై పనిభారం తగ్గించాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. సమర్థత లేకపోతే శిక్షణ ఇచ్చి నిరంతరం పర్యవేక్షించాలని, తద్వారా ఫలితాలు సాధించవచ్చని చెప్పారు. ఆర్‌టిజిఎస్‌పై ఉండవల్లిలోని తన నివాసంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. సాంకేతికతతో గవర్నెన్స్‌లో చాలా సమస్యలు పరిష్కరించవచ్చని, సాంకేతికతను ఉద్యోగులు, అధికారులు విస్తృత స్థాయిలో వినియోగించుకునేలా ప్రోత్సహించాలని కోరారు. 2026 సంవత్సరం టెక్నాలజీ డ్రివెన్ డిసిషన్ మేకింగ్ ఇయర్‌గా మారాలని తెలిపారు. ప్రభుత్వ సేవల్లోనూ ఎఐ పాత్ర పెరగాలని, దీనిని

వివరాలు2లో..

# నేడు భారత్- యూనియన్ శిఖరాగ్ర భేటీ



నిరుద్యోగులకు, విద్యార్థులకు మేలు చేసే ఒప్పందాలకు ప్రాధాన్యం
'పోస్ట్ -స్టడీ వీసా' నిబంధనలపై స్పష్టత వచ్చే ఛాన్స్
'మైగ్రేషన్, మొబిలిటీ'కి ఇరువైపులా ఒకే?
ఎఫ్‌టీఏపై ఒక్కటి కానున్న ఇరుదేశాలు
రక్షణ సాంకేతికతను భారత్‌కు బదిలీపై సమాలోచనలు

# అమరావతిలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**చారిత్రాత్మకమన్న గవర్నర్ అబ్దుల్ నజీర్**
**సూపర్ సిక్స్‌తో సంక్షేమం.. సంపద సృష్టి లక్ష్యమని వెల్లడి**

అమరావతి బ్యూరో : సూపర్ సిక్స్ అమలుతో సంక్షేమం, సంపదను సృష్టించడంతో పాటు, అసమానతల తగ్గింపే ప్రభుత్వ లక్ష్యమని గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ అన్నారు. సమైక్య రాష్ట్ర విభజన తరువాత తొలిసారి రాజధాని అమరావతిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం జరిగాయి. ఈ

వివరాలు2లో..



## పేలుడు పదార్థాల కలకలం

జైపూర్, జనవరి 26 : రిపబ్లిక్ డే రోజున దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఆదివవారం రాత్రి రాజస్థాన్ ఏటీఎస్, పోలీసులు కలిసి చేసిన సంయుక్త ఆపరేషన్?లో భారీ పేలుడు పదార్థాలు పట్టుబడటం సంచలనం రేపింది. జైపూర్ దగ్గర ఉన్న అంబాబరి ప్రాంతంలోని ఒక గోదాంతోపాటు మరో ఆవరణలో దాచిన సుమారు 10 వేల కిలోల పేలుడు పదార్థాలను పట్టుకున్నారు. వీటిలో 187 బస్తాల అమ్మోనియం నైట్రేట్?తో పాటు డిటోనేటర్లు, డిటోనేటర్ వైర్లు, ఇతర పేలుడు పదార్థాలు లభ్యమైనట్లు తెలిపారు. గణతంత్ర వేడుకలు , పరేడ్ల సమయంలో పెద్ద దాడులు చేయాలని ప్లాన్ చేసినట్లు అధికారులు అనుమాని స్తున్నారు. ఈ ఘటనలో ఇప్పటికే నలుగురిని అరెస్ట్ చేయగా.. వారిలో ఒకరికి ఉగ్రవాద సంస్థతో సంబంధాలు ఉన్నట్లు తేలింది. ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా రెండు రోజుల నిఘా అనంతరం ఆదివారం రాత్రి ఈ దాడి చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఆపరేషన్ సక్సెస్ కావడంతో దేశం ప్రమాదం నుంచి తప్పించుకుందని రాజస్థాన్ సీఎం భజన్ లాల్ శర్మ తెలిపారు. ఇక కేంద్ర హోం మంత్రి అమిత్ షా కూడా పోలీస్ బృందాలను ప్రత్యేకంగా అభినందించారు. కేసు ఎన్?ఐఏ విచారణ చేస్తోంది. ఈ ఘటనతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురికాగా.. జైపూర్, ఉదయపూర్ వంటి నగరాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేయడమే కాకుండా.. దేశవ్యాప్తంగా ఈ అలర్ట్ ప్రకటించారు.

## కళ్లకు గంతలు కట్టుకున్న స్పీకర్!

హైదరాబాద్, జనవరి 26 (విజయక్రాంతి) : మహాభారతంలో కళ్లు ఉండి కూడా అన్యాయం చూడలేని ధృతరాష్ట్రు ని లెక్క ప్రస్తుతం ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ వ్యవహరిస్తు న్నారని బీఆర్?ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు మండిపడ్డారు. చేవెళ్లలో ఐదేళ్ల పిల్లగాన్ని అడిగినా ఎమ్మెల్యే యాదయ్య కాంగ్రెస్ పార్టీలో ఉన్నారని చెబుతారని, కానీ స్పీకర్ మాత్రం ఆయ న బీఆర్?ఎస్ పార్టీలో ఉన్నారని చెప్పడం ఆశ్చర్యంగా ఉందన్నారు. చేవెళ్ల నియోజకవర్గానికి చెందిన బీజేపీ నేత, మాజీ ఎంపీపీ విజయ్ భాస్కర్ తన అనుచరులతో కలిసి సోమవారం తెలంగాణ భవ న్?లో బీఆర్?ఎస్ పార్టీలో చేరారు. వారికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... స్పీకర్ గడ్డం ప్రసాద్?కుమార్, కాలే యాదయ్య మంచి దోస్తు లని, ఒకే బండి మీద ఎక్కి తిరగేటోళ్లని గుర్తు చేశారు. తెలంగాణ పర్యాటకంఅయితే బీఆర్?ఎస్?లో గెలిచిన యాదయ్య కాంగ్రెస్ పార్టీలో చేర దంపై బీఆర్?ఎస్ స్పీకర్?కు ఫిర్యాదు చేస్తే వాస్తవాలు చూడలేకపోతున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తుం టే, ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి ఉంటే కాలే యాదయ్య కాంగ్రెస్?లోనే ఉన్నారని ఒప్పుకుని, రాజీనామా చే యించి ఉప ఎన్నికలకు వెళ్లేంత ధైర్యం రేవంత్?రెడ్డికి ఎందుకు లేదని నిలదీశారురెండేళ్లలో ఏ ఒక్క వర్గాన్నీ వదిలిపెట్టలే. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోను తుంగలో తొక్కి రెండేళ్లలో అన్ని వర్గాల ప్రజలను మోసగించిందని కేటీఆర్ విమర్శించారు. అనేక అబద్ధాలు, అడ్డగోలు హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల ను పక్కన పెట్టారని, పరిపాలనను వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను మో సం చేసిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఆయన పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ నాయకులు తులం బం గారం పెట్టడం కాదు, ఆడబిడ్డల మెడలో పుస్తెల తాడు కూడా గుంజుకునోపోతారని మేము చేవెళ్లలో ప్రచారం చేసేటప్పుడే చె ప్పామని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలు కాంగ్రెస్ బుట్టలో పడినం దుకు ప్రస్తుతం అందరం బొందలో పడినట్టు అయిందన్నారు. కేసీఆర్ పాలనలో సంతోషంగా ఉన్న అన్ని వర్గాలు ఈరోజు కాంగ్రెస్ పాలనలో ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. గట్టిగా అడిగితే కేసులు. కేసీఆర్ అన్ని వర్గాలను కడుపులో పెట్టుకుని చూసుకున్నారని, ప్రతి ఏటా డిసెంబర్ 26 కంటే ముందే రైతుబంధు డబ్బులతో అందరి ఫోన్లు టింగ్ టింగ్ అని అనేవని గుర్తు చేశారు. ఇప్పుడు జనవరి 26 వచ్చిన ఇప్పటి వరకు రైతుల అకౌంట్లలో రైతు బంధు పడలేదని విమర్శించారు. ఆడబిడ్డలకు బతుకమ్మకు చీరో, రైక ముక్క అయి నా పెట్టారా, రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక ఇచ్చారా అని ప్రశ్నించారుచేసేందేమీ లేదు.. గట్టిగా అడిగితే కేసీఆర్ మీద, మా మీద కేసుల పెట్టి పోలీసోళ్ల ముందు కూ ర్చోబెడతారని ఎద్దేవా చేశారు. రేవంత్?రెడ్డి భాష కు మొక్కాలని, ఆయన మాట్లాడేటప్పుడు టీవీలు బంద్ చేయాలని, లేకపోతే పిల్లలు చెడిపోతారని సూచించారు. ఏ తెలంగాణ ప్రజలు, ఆడబిడ్డలు ఆగమయ్యారో, వారిని మళ్లీ బాగుచేయాలంటే కేసీఆర్?ను తెచ్చుకోవాలనే ఉద్దేశంతో తన, సబిత ఇంద్రారెడ్డి కొట్లాట అని స్పష్టం చేశారుకేసీఆర్ చెప్పని పనులు కూడా చేశారని, తాము ఒక్కొక్క పనిని సగబెట్టుకుంటూ వస్తే.. ప్రస్తుతం వీళ్లు ఎగబెట్టు కుంటూ వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశా రు. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలప్పుడు మళ్లీ వచ్చి రెండు వేలు చేతులో పెడతారని, మోసపోవద్దని సూచించారు. 26 నెలలుగా 60 వేలకుపైగా బాకీ ఉన్నారని, రెండు వేలు తీసుకుని మళ్లీ కాంగ్రెస్ పార్టీకే ఓటు వేయొద్దని సూచించారుఈ సారి ఓట్లకు ఇంటికి వస్తే బాకీ ఉన్న పైసలు ఎవరి ఇస్తారు కొడుకా.. యాదయ్య ఇస్తడా, బీం భరత్ ఇస్తడా అని నిలదీయాలని పిలుపునిచ్చారు. మీరు అడగకుంటా మూగనోము పడితే, మళ్లీ మోసం జరుగుతూనే ఉంటుందన్నారు. ప్రభుత్వానికి బుద్ధి చెప్పే అవకాశం చేవెళ్ల ప్రజలకు వచ్చిందని, కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రశ్నించాలని, నిలదీయాలని చెప్పారు. మళ్లీ కేసీఆర్ వస్తేనే రాష్ట్రంలోని పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.

# నేడు భారత్- యూనియన్ శిఖరాగ్ర భేటీ

న్యూఢిల్లీ, జనవరి 26 : యూరోపియన్ యూనియన్–, భారత్ మధ్య మంగళవారం ఢిల్లీ వేదికగా శిఖరాగ్ర సమావేశం జరుగనుంది. విద్యార్థుల పోస్ట్ స్టడీ వీసా నిబంధనలు, మైగ్రేషన్, మొబిలిటీ పార్ట్నర్?షిప్, స్వేచ్ఛా వాణిజ్యం(ఎఫ్?టీఏ)పై ఒప్పం దాలను కుదుర్చుకోనున్నాయి. 'విజన్ 2030' పేరుతో ఒక ఆధునిక వ్యూహాత్మక ప్రణాళికను ప్రవేశపెట్ట నున్నారు. ఇది రాబోయే ఐదేళ్లలో వాతావరణ మార్పులు, డిజిటల్ టెక్నాలజీ, ఇంధన రంగాల్లో ఇరుదేశాల మధ్య సహకారాన్ని బలోపేతం చేస్తుంది. రష్యా– యుద్ధం, పశ్చిమాసియా సంక్షోభం వంటి అంతర్జాతీయ అంశాలపై కూడా నాయకులు చర్చించనున్నారు. ఈ చారిత్రాత్మక భేటీలో భారత్, యూరోపియన్ దేశాల మధ్య మూడు ప్రధాన రంగాల్లో కీలక ఒప్పందాలు కుదిరే అవకాశం ఉంది. వీటిలో అత్యంత ముఖ్యమైనది 'వలసలు, రాకపోకల భాగస్వామ్య (మైగ్రేషన్ అండ్ మొబిలిటీ పార్ట్నర్?షిప్') ఒప్పందం. దీని ప్రకారం భారతీయులకు ప్రతి ఏటా దాదాపు 1,00,000 వరకు వర్క్ పర్మిట్స్ ఇచ్చేందుకు ఐరోపా దేశాలు అంగీకారం కుదరనుందిఅలాగే భారత్ విద్యార్థులు చదువు ముగిసిన తర్వాత అక్కడ ఉద్యోగాలు సాధించేందుకు 12 నెలల పాటు ఉండేందుకు అనుమతించే 'పోస్ట్–స్టడీ వీసా' నిబంధనలపై కూడా స్పష్టత రానుం ది. ఐరోపాలో పెరుగుతున్న నైపుణ్యం కలిగిన కార్మికుల కొరతను తీర్చడంలో భారతీయులు కీలక పాత్ర పోషించబోతున్నారు. మరోవైపు, సుదీర్ఘ కాలంగా చర్చల దశలో ఉన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్?టీఏ) పై ఒక రాజకీయ ఏకాభిప్రాయానికి ఇరు పక్షాలు రానున్నాయి. దీనిని 'మదర్ ఆఫ్ ఆల్ డీల్స్' గా అభివర్ణిస్తున్నారు. ఈ ఒప్పందం అమల్లోకి వస్తే భారత్ ఐటీ కంపెనీలకు, ఫార్మా రంగానికి, వస్త్ర పరిశ్రమలకు ఐరోపా మార్కెట్లలో భారీగా అవకాశాలు పెరుగుతాయిఅలాగే ఐరోపా నుంచి దిగుమతి వస్తువుల ధరలు కూడా తగ్గే అవకాశం ఉంది. ముఖ్యంగా వ్యవసాయం వంటి సున్నితమైన అంశాలను ప్రస్తుతానికి పక్కన పెట్టి, ఇతర వాణిజ్య రంగాల్లో ముందుకు వెళ్లాలని ఇరు దేశాలు నిర్ణయించుకున్నాయి. రక్షణ రంగంలో కూడా ఈ సమావేశం ఒక మైలురాయిగా నిలవనుంది. 'సెక్యూరిటీ అండ్ డిఫెన్స్ పార్టనర్షిప్' ద్వారా సముద్ర తీర రక్షణ, సైబర్ భద్రత, ఉగ్రవాద వ్యతిరేక పోరాటంలో భారత్, ఐరోపా కలిసి పనిచేయనున్నాయి. భారతీయ రక్షణ రంగ కంపెనీలు ఐరోపా దేశాల రక్షణ కాంట్రాక్టులలో పాల్గొనేందుకు కూడా ఈ ఒప్పందం మార్గం సుగమం చేస్తుంది. 'మేక్ ఇన్ ఇండియా' పథకంలో భాగంగా అధునాతన రక్షణ సాంకేతికతను భారత్?కు బదిలీ చేసే అంశంపై కూడా చర్చలు జరుగనున్నాయి.

# జోడు గుర్రాల్లా సంక్షేమం.. వ్యవసాయం

మొదటి పేజీ తరువాయి

ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందిఈ వేడుకలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి రామకష్ణారావు, డీజీపీ శివధర్?రెడ్డి, పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. అమరవీరుల స్మారకం వద్ద ప్రముఖులు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా గవర్నర్ రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న అద్భుత ప్రగతిని కొనియాడారుముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి నేతత్వంలోని ప్రజాప్రభుత్వం 'తెలంగాణ రైజిం గ్ విజన్ – 2047' ద్వారా రాష్ట్రాన్ని సరికొత్త శిఖరాలకు తీసుకెళ్తోందని అన్నారు. కేంద్రం నిర్దేశించుకున్న 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక లక్ష్యంలో భాగంగా తెలంగాణ 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనే మహత్తర లక్ష్యాన్ని పెట్టుకుందని పేర్కొ న్నారురాష్ట్ర అభివద్ధిని మూడు ప్రధాన మండలాలుగా (ప్యూర్, క్యూర్, రేర్) విభజించి, సమతుల్య పాలనను అందిస్తున్నార ని కొనియాడారు. ప్రతి ఏటా డిసెంబర్ 9న తలంగాణ తల్లి ఆవిష్కరణ దినోత్సవం నిర్వహించుకుంటున్నామని తెలిపారు. మేడారం అభివృద్ధి కోసం రూ.251 కోట్లు కేటాయించామన్నారు. గతేడాది నిర్వహించిన బతుక మ్మ వేడుకలకు గిన్నిస్ బుక్?లో చోటు దక్కిందని గవర్నర్ గుర్తు చేశారుమహిళా సాధికారత, యువతకు ఉపాధి..మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో 'ఇందిరా మహిళా శక్తి' పథకం ద్వా రా రూ.40 వేల కోట్ల బ్యాంకు అనుసంధా నం కల్పించడం గొప్ప విషయమని గవర్నర్ అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని పేర్కొ న్నారు. మహిళలకు పెట్రోల్ బంక్?లు, ఆర్టీసీ అద్దె బస్సులకు ఓనర్లుగా చేశామన్నారు

ఆర్టీసీ బసుల్లో ఇప్పటికే 200 కోట్ల మం ది మహిళలు ఉచిత ప్రయాణాలు చేశారని గవర్నర్ వెల్లడించారు. గ్రూప్ ద్వా రా ఉద్యోగాల భర్తీ చేశామని తెలిపారు. ప్ర భుత్వం ఇప్పటీ వరకు 62,749 ఉద్యోగ ని యామకాలు పూర్తి చేసి, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా యువతకు ఉపా ధి కల్పిస్తున్న తీరును ఆయన ప్రశంసించారు. హైదరాబాలో కాలుష్య నియంత్ర ణకు చర్యలు తీసుకుంటున్నట్లు గవర్నర్ చెప్పారు. ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవనం, మెట్రో రెండో దశ వంటి ప్రాజెక్టులు హైదరాబాద్ రూపురేఖలను మారుస్తాయని గవర్నర్ ధీమా వ్యక్తం చేశారు. శాంతిభద్రతల విషయంలో 'ఇండియా జస్టిస్ రిపో ర్ట్–2025'లో తెలంగాణ పోలీస్ దేశంలోనే మొదటి స్థానంలో నిలవడం రాష్ట్ర ప్రతిష్టను పెంచిందన్నారు. రాజ్యాంగం కల్పించిన హ క్కులతో పాటు బాధ్యతలను కూడా నిబద్ధతతో నిర్వర్తించడమే మనం రాజ్యాంగ నిర్మా తలకు ఇచ్చే అసలైన నివాళి అన్నారు. వరిధాన్యం ఉత్పత్తిలో అగ్రస్థానవరి ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమని గవర్నర్ అన్నారు. రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు చెప్పారు. రూ.2 లక్షల రుణమాఫీ పథకం వల్ల ఇప్పటి వరకు రూ.20,617 కోట్లతో సుమారు 26 లక్షల మంది రైతులకు ప్రభుత్వం రుణ విముక్తి కల్పించిందని అన్నారు. సన్నధాన్యం పండించే రైతులకు క్వింటాల్?కు రూ.500 బోనస్ చొప్పున రూ.1,780 కోట్లు అందజేసినట్లు చెప్పారుఐటీఐలను అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్లుగా మార్చి తెలంగాణను గ్లోబలన్ స్కిల్ హబ్?గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. విద్యార్థులను సమాన అవకాశాలు కల్పించేందుకు ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు ఏర్పాటు చేస్తున్నామని గవర్నర్ పేర్కొన్నారు. ధరణి సమస్యలను పరిష్కరిస్తూ రైతులకు అనుకూలమైన భూభారతి చట్టాన్ని తీసుకురావడం వంటివి విప్లవాత్మక మార్పులని ఆయన పేర్కొన్నారు.

# వికసిత భారత్ వైపు

మొదటి పేజీ తరువాయి

భారత్ప్రపంచంలోనే అగ్రగామిగా నిలబెట్టడానికి ప్రతిఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. వికసిత భారత్ లక్ష్య సాధనలో యువత, శ్రామిక శక్తి పాత్ర కీలకమైందన్నారు. వేడుకలో ఈయూ అధ్యక్షురాలు ఉర్సులా వాండెర్ లెయన్, కౌన్సిల్ అధ్యక్షుడు అంటోనియో కోస్టా పాల్గొనడం ఆనంద దాయకమని ఆయన కొనియాడారు. వారు వేడుకలో పాల్గొనడం దేశానికి దక్కిన గొప్ప గౌరవమని అభివర్ణించారురక్షణ రంగంలో ఆత్మనిర్భరతను చాటుతూ 'శక్తిబాన్', 'దివ్యాస్త్ర' వంటి అత్యాధునిక ఆయుధ వ్యవస్థలను ప్రపంచానికి పరిచయం చేశామని వివరించారు. ఈ ప్రదర్శన దేశ సంసిద్ధతను, సాంకేతిక సామర్థ్యాన్ని, పౌరుల రక్షణ పట్ల ఉన్న నిబద్ధతను చాటుతోందని ఆయన అన్నారు. మహిళా శక్తికి అద్దం పడుతూ సీఆర్పీఎఫ్ మహిళా దళం నిర్వహించిన పరేడ్ అబ్బురపరిచిందని ప్రధాని ప్రశంసించారుతొలిసారిగా ఐరోపా రక్షణ దళం మన కవాతులో భాగం కావడం చారిత్రాత్మకమని మోదీ అభివర్ణించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వందేమాతరం శకటాలు భారత సాంస్కృతిక వైవిధ్యాన్ని, గొప్ప వారసత్వాన్ని ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రధాని.. కర్తవ్య పథ్ పరేడ్?ను వర్ణిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. పరేడ్ దేశ ప్రజాస్వామ్య బలానికి నిదర్శనమని అభివర్ణించారుదేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు ఈ కవాతును వీక్షించడం జాతీయ స్ఫూర్తిని పెంచుతుందని ఆకాంక్షించారు. భారతదేశం మరో దశాబ్ద కాలంలోనే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మూడో అతిపెద్దశక్తిగా ఎదుగుతుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. సంపూర్ణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనతో వికసిత భారత్ లక్ష్యం త్వరలోనే సిద్ధం అవుతుందని మోదీ ధీమా వ్యక్తం చేశారువికసిత భారత్ ప్రయాణంలో ప్రతి గ్రామం, ప్రతి నగరం భాగస్వామ్యం కావాలని ప్రధాని కోరారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంటూనే మన మూలాలను మరువకుండా ముందుకు సాగాలని సూచించారు. దేశ భద్రత విషయంలో రాజీ లేని పోరాటం సాగిస్తామని రక్షణ దళాల సామర్థ్యంపై నమ్మకాన్ని ప్రకటించారు.

దేశాధినేతల శుభాకాంక్షలగణతంత్ర దినోత్సవం సందర్భం గా అనేకమంది ప్రపంచ దేశాధినేతలు భారత్?పై ప్రశంసల వర్షం కురిపించారు. దేశప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. బ్రిటన్ రాజు కింగ్ చార్లెస్ 3 పంపిన సందేశంలో భారత్–బ్రిటన్ దే శాల మధ్య బలమైన భాగస్వామ్యాన్ని ప్రశంసించారు. 2030 కామన్వెల్త్ క్రీడల ఆతిథ్య హక్కులను అహ్మదాబాద్?కు దక్కడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారుచైనా అధ్యక్షుడు జీ జిన్?పింగ్ కూడా భారత్– మంచి పొరు గు దేశాలుగా అభివర్ణిస్తూ, డ్రాగన్ ఏనుగు నృత్యాన్ని ప్రతీకగా పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం భారత్?ను ప్రపంచంలోని అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా కొనియాడారు. ఈయూ చీఫ్ ఉర్సులా వాన్ డెర్ లేయన్ స్పందిస్తూ.. అతి గొప్ప దేశమైన భారతదేశంలో తాను మూడు రోజుల పర్యటించడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు'ఆపరేషన్ సిందూర్' కవాతు అదుర్స్పరేడ్?లో భారత అమ్ములపొదిలోని అత్యాధునిక ఆయుధ సంపత్తి నమూనా శకటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. 'ఆపరేషన్ సిందూ ర్' శకటం పరాక్రమాన్ని ప్ర తిబింబించేలా ఉంది. వేడుకల్లో తొలిసా రిగా యూరోపియన్ యూనియన్?కు చెందిన రక్షణ దళం కూడా కవాతులో పాల్గొంది. అలాగే దేశీయంగా తయారైన 'శక్తిబాన్', 'దివ్యాస్త్ర' వంటి అత్యాధునిక డ్రోన్, ఆర్టిలరీ వ్యవస్థలు తొలిసారిగా ప్రపంచానికి పరిచ య మయ్యాయి. ఇవి సుమారు 1,000 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను కూడా ఛేదించగల సామర్థ్యాన్ని కలిగి ఉండటం విశేషం. సైనిక శక్తి మాత్రమే కాకుండా, 'వందేమాతరం' గీతం ఆవిర్భవించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా దేశ సాం స్కృతిక వైభవాన్ని చాటేలా వివిధ రాష్ట్రాల శకటాలు ప్రదర్శనలో కనువిందు చేశాయి. మహిళా సాధికా రతకు అద్దం పడుతూ మొదటిసారిగా మహిళా అగ్నివీర్ల సంగీత బృందం, సిమ్రాన్ బాలా నేతృత్వంలోని సీఆర్పీఎఫ్ మహిళా దళం కవాతులో ప్రత్యేకంగా నిలిచాయి. కర్తవ్య పథ్?లో సాగిన ఈ అద్భుత ప్రదర్శన నవ భారత్ ఆత్మవిశ్వాసాన్ని చాటింది.

# సాంకేతికతతో ఉద్యోగులపై పనిభారం తగ్గించండి

మొదటి పేజీ తరువాయి

వినియోగించుకొని గ్రీవెన్సులు సత్వరంగా పరిష్కరించాలని నిర్దేశించారు. డేటా డ్రివెన్ గవర్నెన్స్పై మరింత దృష్టి సారిస్తామని చెప్పారు. మనమిత్ర–వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రస్తుతం 878 ప్రభుత్వ సేవలను అందించగలుగుతున్నట్లు ముఖ్యమంత్రికి అధికారులు తెలిపారు. ఇప్పటి వరకు 1.43 కోట్ల మంది ఈ సేవలను వినియోగించుకున్నారని వెల్లడించారు. వైద్య, వ్యవసాయ, రెవెన్యూ, రహదారులు, ఆర్టిఎ, అగ్నిమాపకశాఖల పనితీరుపై ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, సిసిఎల్ఎ చీఫ్ కమిషనర్ జి జయలక్ష్మి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్కుమార్, ఐటి కార్యదర్శి కాటమనేని భాస్కర్, ముఖ్యమంత్రి కార్యదర్శి పిఎస్ ప్రద్యుమ్న, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ వీరపాండియన్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ కెవిఎన్ చక్రధర్బాబు, సమాచార, పౌరసంబంధాలశాఖ డైరెక్టర్ కెఎస్ విశ్వనాథం తదితరులు పాల్గన్నారు.

# అమరావతిలో ఘనంగా గణతంత్ర వేడుకలు

మొదటి పేజీ తరువాయి

వేడుకల్లో సిఎం చంద్రబాబునాయుడు దంపతులు, డిప్యూటీ సిఎం పవన్కల్యాణ్ దంపతులు, ఐటి మంత్రి నారా లోకేష్తో పాటు పలువురు హైకోర్టు జడ్జిలు, మంత్రులు పాల్గన్నారు. తొలిసారి అమరావతిలో గణతంత్ర వేడుకలు జరుగుతుండటంతో స్థానిక రైతుల్లో ఆనందోత్సాహాలు వ్యక్తమయ్యాయి. పెద్దసంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిచిన ఈ కార్యక్రమంలో గవర్నర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్ర ప్రజలనుద్దేశించి చేసిన ప్రసంగంలో తొలిసారి అమరావతిలో జరుగుతున్న వేడుకలను చారిత్రాత్మకమైనవిగా అభివర్ణించారు. 'తొలిసారి అమరావతిలో జాతీయ జెండాను ఎగురవేస్తున్నాం. రాష్ట్ర భవిష్యత్ను తీర్చిదిద్దుతున్న వారితో ఈ శుభక్షణాలను పంచుకోవడం గర్వకారణం. గతంలో రాజధాని నిర్మాణం ఆగిపోయింది. ఆర్థిక విశ్వాసం దెబ్బతింది. ఇప్పుడు పరిస్థితి మారింది. ఫలితాలు స్పష్టంగా కనపడుతున్నాయి' అని అన్నారు. విద్య, ఆరోగ్యం, వృద్ధల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతిస్తోందన్నారు. ఐదేళ్ల కాలంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యమని అందులో భాగంగా మెగా డిఎస్సి నిర్వహించం, పోలీస్ నియామకాలు చేపట్టడంతో పాటు, స్కిల్ పాస్పోర్టు, నైపుణ్యం ప్లాట్ ఫామ్ ద్వారా యువతను సిద్ధం చేస్తున్నామన్నారు. రూ.10 లక్షల కోట్ల గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ ద్వారా 7.5లక్షల ఉద్యోగాలు కొత్త పరిశ్రమలు, థీమాటిక్ నగరాలు అభివృద్ధిలో ఉన్నాయన్నారు. కొత్త ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా 2026 జూన్ నుంచి కుటుంబ కార్డులు జారీ చేస్తామని గవర్నర్ తెలిపారు. లక్షలాదిమందికి జీవనాధారమైన రైతులు, మత్స్యకారులు, ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది, భవిష్యత్తును నిర్మిస్తున్న మహిళలు, ఉపాధిని సృష్టిస్తున్న పారిశ్రామికవేత్తలందరూ రాష్ట్ర ప్రగతికి నిజమైన శిల్పులని గవర్నర్ అభివర్ణించారు. గత కొన్ని సంవత్సరాలుగా రాష్ట్రానికి స్పష్టమైన దిశ లేకుండా, రాజధాని ప్రాజెక్టులు నిలిచిపోయి, ఆర్థికంగా దెబ్బతినిందన్నారు. ఈ సవాళ్ల మధ్య కూడా ప్రభుత్వం నిశ్శబ్ధమైన ధృడ సంకల్పంతో ఒక్కో అడుగు, ఒక్కో నిర్ణయంతో, స్థిరత్వాన్ని పునరుద్ధరించి, విశ్వాసాన్ని తిరిగి నిర్మించిందన్నారు. ప్రతి పథకం, ప్రతి సంస్కరణ, సమీక్షలు ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తూ అభివృద్ధిని పునరుజ్జీవింప చేయడానికేనన్నారు. ఈ ప్రయాణం సులభమైంది కాదని చెప్పారు. దీనికి క్రమశిక్షణ, సహనశక్తి, సమిష్టి లక్ష్యంపై నమ్మకంతో ముందుకు సాగుతుండటంతో ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. పోలవరం, హంద్రీనీవా, వెలిగొండ వంటి ప్రాజెక్టులతో సాగునీటి భద్రత, భూగర్భజలాల మెరుగుదల స్పష్టంగా కనిపిస్తోందన్నారు

# భక్తజన సంద్రం మేడారం

మేడారం, జనవరి 25 : ముందస్తు మొక్కులు చెల్లించేందుకు ఆదివారం భక్తులు లక్షల్లో మేడారం తరలివచ్చారు. దీంతో మేడారం పరిసరాల్లో ఎక్కడ చూసినా భక్తులతో నిండి భక్తజన మేడారంగా మారింది. జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు సమ్మక్క సారలమ్మ వనదేవతలను దర్శించుకున్నారు. వరస సెలవులతో పాటు రథసప్తమి పండగ ను పురస్కరించుకొని భక్తులు ముందుగా మేడారం జాతరకు తరలి రావడంతో మేడారం వైపే వేలాది వాహనాలు దారితీసాయి. హనుమకొండ నుంచి మొదలుకొని మేడారం వరకు రహదారులు వాహనాలతో కిక్కిరిసిపోయాయిఇటు పసర నుంచి మేడారం వరకు పలుమార్లు ట్రాఫిక్ జామ్ అయింది. అటు తాడ్వాయి మేడారం రహదారిలో వాహనాల రద్దీ పెరగడంతో వీఐపీ పార్కింగ్ లోకి వాహనాలను మళ్లించారు. జాతరలో భక్తుల రద్దీ విపరీతంగా పెరగడంతో పోలీసులు క్యూ లైన్ ల ద్వారా గద్దెల ప్రాంగణంలోకి భక్తులను అనుమతించారు. అలాగే భక్తులు గద్దెల ప్రాంగణంలోకి అనుమతించకుండా గ్రిల్ బయట నుండి దర్శనం చేసుకునే విధంగా చర్యలు చేపట్టారు. భక్తులు కొబ్బరికాయలు, బంగారం (బెల్లం) దిమ్మెలను గద్దెల పైకి విసరడంతో ఆదివారం కూడా పలువురు భక్తులు గాయపడ్డారుభక్తులారా మీ తలలు జాగ్రతవీలైతే హెల్మెట్ ధరించండిమేడారం జాతరకు వెళ్తున్న భక్తులారా కాస్త మీ తలలు జాగ్రత్తగా కాపాడుకోండి.. వీలైతే హెల్మెట్ ధరించి దర్శనానికి వెళ్లడం మంచిదంటూ సూచిస్తున్నారు. సమ్మక్క సారలమ్మ జాతర గద్దెలపైకి భక్తులు కొబ్బరికాయలు, బంగారం (బెల్లం) దిమ్మెలు విసురుతుండడంతో గద్దెల పైన ఉన్న భక్తుల తలలు పగులుతున్నాయి. గత కొద్దిరోజుల నుంచి గద్దెల పైన ఇటువంటి సంఘటనలు తరచుగా జరగడంతో పాటు భక్తుల రద్దీ ఎక్కువైన రోజు గాయపడే భక్తుల సంఖ్య కూడా అదే తరహాలో పెరుగుతోంది.ఆదివారం కూడా పెద్ద ఎత్తున భక్తులు మేడారం సమ్మక్క సారలమ్మ దర్శనానికి



ముందస్తు మొక్కులు చెల్లించుకోవడానికి వచ్చారు.దీంతో గద్దెల పైకి భక్తులను అనుమతించకపోవడంతో గ్రిల్ బయట నుండి కొబ్బరికాయలు, బంగారం (బెల్లం) దిమ్మెలు విసురుతున్నారు. దీనితో నిజామాబాద్ కు చెందిన స్వప్న, ఖమ్మంకు చెందిన గోపి తో పాటు మరికొందరి తలలకు గాయాలయ్యాయి. వెంటనే వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారుగద్దెల పైకి వెళ్లే భక్తులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలంటూ అనౌన్స్?మెంట్ చేస్తున్నారు. గద్దెల పైన పూజారులు, వాలంటీర్లు, పోలీసులు హెల్మెట్ ధరించి విధులు నిర్వహిస్తున్నారు. అలాగే ప్రత్యేకంగా వచ్చే వీఐపీలు, ఇతర భక్తులకు హెల్మెట్ ధరించిన తర్వాతే గద్దెల పైకి అనుమతిస్తున్నారు. ఇదిలా ఉంటే మేడారం వచ్చే భక్తులు ముందస్తు జాగ్రత్తగా ముఖానికి మాస్క్, తలకు శిరస్త్రాణం (హెల్మెట్) ధరించి మేడారం వెళ్లడం మంచిదని సూచిస్తున్నారు.

## హిందూయేతరులపై నిషేధం



డెహ్రాడూన్: ఉత్తరాఖండ్‌లోని హిమాలయాల ఒడిలో కొలువైన శతాబ్దాల నాటి బద్రీనాథ్, కేదార్?నాథ్ఆలయాల్లోకి త్వరలో కేవలం హిందువులను మాత్రమే అనుమతించనున్నారు. చార్ ధామ్ తీర్థయాత్రలో భాగమైన ఈ రెండు ఆలయాల్లోకి హిందూయేతరులను ప్రవేశించకుండా నిషేధిస్తున్నట్లు ఈ పుణ్యక్షేత్రాలను నిర్వహించే ఆలయ సంస్థ ప్రకటించింది. హిందువులు కానివారిని నిషేధించే ఈ నిబంధన బద్రీనాథ్-కేదార్‌నాథ్ ధామ్‌తో సహా, బద్రీనాథ్-కేదార్?నాథ్ దేవస్థాన కమిటీ (బీకేటీసీ) నియంత్రణలో ఉన్న అన్ని దేవాలయాలకు వర్తిస్తుంది.ఈ విషయాన్ని ధృవీకరిస్తూ, బీకేటీసీ అధ్యక్షుడు హేమంత్ ద్వివేది మాట్లాడుతూ, దేవస్థాన కమిటీ పరిధిలోని అన్ని దేవాలయాలలో హిందువులు కానివారి ప్రవేశం నిషేధించబడుతుందని తెలిపారు. ఈ మేరకు ఒక ప్రతిపాదన రాబోయే ఆలయ కమిటీ బోర్డు సమావేశంలో ఆమోదించబడుతుంది. ఆరు నెలల శీతాకాలపు విరామం తర్వాత బద్రీనాథ్ ఆలయం ఏప్రిల్ 23న తిరిగి తెరుచుకోనుంది. కేదార్?నాథ్ ఆలయ ద్వారాలు తెరిచే తేదీని మహాశివరాత్రి నాడు ప్రకటిస్తారు. కేదార్?నాథ్, బద్రీనాథ్?తో పాటు, చోటా చార్ ధామ్?లో భాగమైన ఇతర రెండు పుణ్యక్షేత్రాలు గంగోత్రి, యమునోత్రి. అక్షయ తృతీయ సందర్భంగా ఏప్రిల్ 19న ఈ ఆలయాల తలుపులు తిరిగి తెరవబడతాయి.

## రవీంద్రభారతిలో అంగరంగ వైభవంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.







విశాఖపట్నం డెక్కన్ న్యూస్. స్థానిక అక్కయ్యపాలెం రవీంద్రభారతి పాఠశాలలో 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.గణతంత్ర దినోత్సవం కేవలం వేడుకలకు మాత్రమే కాదు. మన రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలను గుర్తుచేస్తుందని,ఈ రోజున భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజని,ప్రతి పౌరుడికి ప్రాథమిక హక్కులతో సాధికారత కల్పిస్తుందని,ఇది మనమందరం గర్వించాల్సిన, గౌరవించవలసిన రోజు అని ఉత్తరాంధ్ర రవీంద్ర భారతి పాఠశాలల ఇన్చార్జ్ ఎన్ .వెంకటేష్ అన్నారు.భారతదేశం విభిన్న సంస్కృతులు, భాషలు, మతాలు మనకు భిన్నత్వంలో ఏకత్వాన్ని గుర్తు చేస్తుంది. ప్రతి పౌరుడు సామరస్యంతో జీవించడానికి మన రాజ్యాంగం పునాది వేసింది.గణతంత్ర దినోత్సవం 26 జనవరి 1950 నుండి అమలులోకి వచ్చిన భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థం, భారతదేశాన్ని అధికారికంగా సార్వభౌమ, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా స్థాపించిందని పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామల అన్నారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## మినీ మల్టీపర్పస్ వాటర్ ఫ్రిడ్జ్ ఎంపీపీ ఎస్ స్కూల్ కు ఇచ్చిన దాతసుంకిశాల.తిరుపతిరావు

చెన్నారావుపేట జనవరి 26 తరంగాలుసోమవారం ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాలకు మంచాల రమేష్ మిత్రుడు అయినటు వంటి సుంకిశాల తిరుపతి రావు నూజివీడు కంపెనీ తరఫున మినీ మల్టీపర్పస్ వాటర్ ఫ్రిడ్జ్ అందించడం జరిగినది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అనిత గారు, ఉప సర్పంచ్ అన్వేష్ మరియు వార్డు మెంబర్లు, గ్రామ కార్యదర్శి కృష్ణంరాజు ,కలాం ఫౌండేషన్ అధ్యక్షులు బాసూమియా మరియు పరికి మధుకర్, పోగుల అశోక్ , పాఠశాల? ఏ ఏ పి సి చైర్మన్ రహమున్నీస ,పాఠశాల హెడ్మాస్టర్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు. అనంతరం పాఠశాల చైర్మన్ మరియు హెడ్మాస్టర్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులను సన్మానించడం జరిగినది.



## త్రివర్ణ పథకాన్ని ఎగరవేసిన గ్రామ సర్పంచ్



చెన్నారావుపేట జనవరి 26 తరంగాలు

చెన్నారావుపేట మండలంలోని ఉప్పర పల్లి గ్రామం లో సోమవారం ఉప్పర పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం లో 77 వ ఘనతంత్ర దినోత్సవం సందర్బంగా గ్రామ సర్పంచ్ చిలపాక అనిత జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ సందర్బంగా గ్రామ సర్పంచ్ చిలపాక అనిత మాట్లాడుతూ అంబేద్కర్ ఏర్పాటు చేసినటువంటి రాజ్యాంగనీ తుచ తప్పకుండ పాటిస్తూ గ్రామ అభివృద్ధి కీ కృషి చేస్తానని తెలిపారు...ఈ కార్యక్రమం లో గ్రామ వార్డు సభ్యులు అధికారులు గ్రామ పెద్దలు విద్యార్థి విద్యార్థులు పాఠశాల పండితులు గ్రామ పెద్ద లు యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## ఉప్పరపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర వేడుకలు

చెన్నారావుపేట జనవరి 26 తరంగాలు

ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి గ్రామ కమిటీ అధ్యక్షులు, 11 వ వార్డ్ సభ్యులు వట్టె.తిరుపతి రెడ్డి గారు ముఖ్య అతిధిగా హాజరై జండా ఆవిష్కరణ చేశారు, అనంతరం మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశానికి దిక్షుచిగా పౌరుల హక్కులను కాపాడుతున్న రాజ్యాంగం అమలు చేసుకొని గణతంత్ర దేశంగా ప్రకటించుకున్న సందర్బంగా సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారుఅనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో గత ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్బంగా వారిని పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ అభిమానులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## భవిష్యత్ తరాలకు భారత రాజ్యాంగం మార్గదర్శకం

**టీజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి**

**ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు**



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 26 తరంగాలు : ఖమ్మం ప్రెస్ క్లబ్ లో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం ఫలితంగా స్వేచ్ఛ జీవులుగా ఉంటున్నామని, ఆనాటి త్యాగధనుల ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు పునరాంకితులు కావాలని, వారు చూపిన మార్గాన్ని భవిష్యత్ తరాలకు అందించాలని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టీజేఎఫ్ నిరంతరం పోరాడుతుందని, జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా టీజేఎఫ్ అండగా నిలుస్తుందన్నారు. విలువలు కలిగిన జర్నలిజం భవిష్యత్ తరాలకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మందుల ఉపేందర్, యలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు పొన్నెబోయిన పానకాలరావు, రేపాక యాదగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.వి. రెడ్డి, సహాయ కార్యదర్శులు మూల జీవన్ రెడ్డి, ఉల్లోజు రమేష్, పులి శ్రీను, ప్రచార కార్యదర్శి నల్లమోతు శ్రీనివాస్, కూరపాటి నరేష్, కమిటీ కార్యవర్గ సభ్యులు ఇసంపల్లి వెంకటేశ్వర్లు, బొల్లెపోగు అప్పారావు, మోదుగు శ్రీధర్, గోవిందు, విశ్వసేన రవీందర్, రోషి రెడ్డి, మీడియా ఇన్చార్జ్ తిరుపతిరావు, జిల్లా నాయకులు సంతోష్ ,మోహన్,జోసఫ్, బోనగిరి యాదగిరి, వెంకట్ ,పెంటి వెంకటేశ్వర్లు, నాయుడు,శేఖర్, రామకృష్ణ, రాము, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ సిబ్బందికి బట్టలు పంపిణీ చేసిన గోలి అన్నారెడ్డి కుటుంబ సభ్యులు



జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 26,(తరంగాలు ):మండలం లోని ఊపుగల్ గ్రామ 11వ వార్డు నెంబర్ గోలి అన్నారెడ్డి కవిత నిరంజన్ రెడ్డి 77వ గణతంత్ర దినోత్సవం సంద ర్భంగా వారి పాపా గోలి కావ్య జ్ఞాపకార్థంగా గ్రామపంచాయతీ సిబ్బందికి బట్టలు పంపిణి చేయడం జరిగింది. అలాగే ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు గిఫ్ట్ లు బహుమతులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో సర్పంచ్ సాంబారాజు,ఉపసర్పంచ్ కొడారి కనకయ్య, నరేష్, అశోక్,గ్రామపంచాయతి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎడిటర్ : రత్నం నాగరాజ
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...
మంగళవారం 27, జనవరి 2026

# ఖమ్మం జిల్లాలో పర్యటించిన మాజీ ఎంపీ నామ

## పలు కుటుంబాలకు మాజీ ఎంపీ నామ పరామర్శ



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 26 తరంగాలు : బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సోమవారం నాడు ఖమ్మం జిల్లాలో పర్యటించారు అందులో భాగంగా ముందుగా సత్తుపల్లి నియోజకవర్గంలో ని కల్లూరు మండలం పోచారం గ్రామంలో ఇటీవల మరణించిన మధిర సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు, మధిర మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కట్టా గాంధీ దశ దినకర్మకు హాజరై ఘన నివాళులర్పించారు. అనంతరం వారి సతీమణి రాణి తో పాటుగా కుమారులు కట్టా పూర్ణ, సుధీర్, చందు లను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అక్కడ నుండి ఖమ్మం కార్పొరేషన్ పదిహేనవ డివిజన్ అల్లీపురం లో ఇటీవల మరణించిన ఏపూరి రాధమ్మ దశదిన కర్మ కార్యక్రమం లో పాల్గొని ఆమె చిత్ర పటానికి పూలు వేసి నివాళ్లు అర్పించారు.అనంతరం చింతకాని మండలం బస్వాపురం గ్రామం లో ఇటీవల రోడ్డు ప్రమాదం లో మరణించిన మంచాల వెంకటేశ్వర్లు నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలు వేసి నివాళ్లు అర్పించారు అలానే అదే గ్రామం లో శతాయుష్కురాలైన సోమ శేషమ్మ ఇటీవల మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి కుమారులు మాజీ సర్పంచ్ సోమ నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లతో మాట్లాడి పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, కల్లూరు మాజీ జడ్పీటీసీలు లక్కినేని రఘు, కట్టా అజయ్ బాబు, కరివేద వెంకటేశ్వరరావు, కనకమేడల సత్యనారాయణ, తాళ్లూరి జీవన్ కుమార్, రావూరి శ్రీనివాసరావు, బిక్కి కృష్ణప్రసాద్, కిలారి రాంబాబు, ఉదయ్, చిత్తారు నాగేశ్వరరావు, మోరంపూడి ప్రసాద్ రావు, బొడ్డు వెంకట్రామారావు, పల్లపోతుల వెంకటేశ్వరరావు, యన్నంశెట్టి అప్పారావు, గొడ్డేటి మాధవరావు, మరికంటి రేణుబాబు, పొల్నిడి కొండలరావు, వాకదాని కోటేశ్వరరావు, వెంకటేశ్వర్లు, దొడ్డా శోభన్ బాబు, రోశయ్య, ఆవుల కొరివి తో సహా మధిర, కల్లూరు మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖమ్మం టీఎన్జీవోస్ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## ప్రపంచంలోనే భారత రాజ్యాంగం గొప్పది-జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాస్



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 26 తరంగాలు : 77వ గణతంత్ర దినోత్సవ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని, ఖమ్మం జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ రోజు స్థానిక టిఎన్జీవోస్ భవన ప్రాంగణంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది.ఈ వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాస్ పాల్గొని త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకే దిక్సూచి అని, మన దేశాన్ని గొప్ప ప్రజాస్వామ్య దేశంగా నిలిపిందని కొనియాడారు. ఎందరో వీరుల త్యాగఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ అని, ఆ స్వేచ్ఛను, రాజ్యాంగ విలువలను కాపాడాలి అని పిలుపు నిచ్చారు. ఉద్యోగులు తమ హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించాలని తెలియజేశారు.పాల్గొన్న ముఖ్య నాయకులు:ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, కోశాధికారి వల్లపు వెంకన్న, సహాధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి జడ్.ఎస్. జైపాల్ విజయ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్లు యర్రా రమేష్, శ్రీధర్ సింగ్, అస్లాం, లలిత కుమారి, జాయింట్ సెక్రటరీలు తాళ్లూరి శ్రీకాంత్, బూస చంద్ర శేఖర్, ఏలూరి హరికృష్ణ కోనార్, విమెన్ జాయింట్ సెక్రటరీ శీలం రాధిక రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధా కృష్ణ, పబ్లిసిటీ సెక్రటరీ యర్రమల శ్రీనివాస్, రవిచంద్ర,నెల్లూరి విజయ,మహిళా విభాగం చైర్మన్ మృదుల, సయ్యద్ రహీం ఖమ్మం నగర శాఖ అధ్యక్షులు ప్రభాకర చారి, కార్యదర్శి ఆంజనేయులు, నెల్లూరి రవి,శంకర్, పవన్ వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం పోరం అధ్యక్షులు కోటపాటి రుక్మారావు, కార్యదర్శి నెల్లూరు నాగేశ్వరరావు ,మున్సిపల్ ఫోరం అధ్యక్షులు సుధాకర్, మెడికల్ ఫోరం నాయకులు సైదులు, లావణ్య, కృష్ణ,లక్ష్మి నర్సయ్య, ముఖిత్ తో పాటు పెద్ద సంఖ్యలో కార్యవర్గ సభ్యులు, ఉద్యోగ సంఘ నాయకులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## మండల వ్యాప్తంగా జాతీయ జెండా ఆవిష్కరణలు..






కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జనవరి. 26, తరంగాలు: మండల వ్యాప్తంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఘనంగా జాతీయ జెండాలను ఆవిష్కరణలు చేశారు. ఈ మేరకు తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ తాల్లూరి జి. వివేక్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిడిఓ క్రాంతి, పోలీస్ స్టేషన్లో ఎస్సై క్రాంతి కిరణ్,వ్యవసాయ మార్కెట్ లో వ్యవసాయ మార్కెట్ ఆవరణలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి , వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట ఏవో వెంకన్న, మండల సాధికారత సమైక్య ఐకెపి భవనం ఎదుట ఏపిఎం క్రిష్ణామూర్తి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణలు గావించారు.అనంతరం మిఠాయిలు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రంగుల జెండా ఒక్కో రంగు ఒక్కొక్క విషయాన్ని తెలియజేస్తుందని కాషాయపు రంగు దేశ ప్రతిష్టకు ధైర్యాన్ని ప్రతీకగా నిలిచే మధ్యలో ఉండే తెలుపు రంగు శాంతిని చూపిస్తుందని ఆకుపచ్చ రంగు దేశ ప్రగతికి సూచనలు ఇస్తుందని అశోక చక్రం ధర్మాన్ని సూచిస్తుందని పేర్కొన్నారు. ఆంగ్లేయుల అరాచక పాలన అంతమంచి భావి భారత పౌరులకు విముక్తి కలిగించడం కోసం చేపట్టిన స్వాతంత్ర ఉద్యమంలో ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే నేడు ఈ గణతంత్ర దినోత్సవం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోమండల స్థాయి అధికారులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది , తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది , వ్యవసాయ మార్కెట్ కార్యాలయ సిబ్బంది, పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు






జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 26,(తరంగాలు): 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలకేంద్రంలో నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో రాజేష్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో సుమన్, స్థానిక పోలీస్ స్టేషన్లో యస్ఐ బి. రామారావు, జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏ. ఓ ఆర్ ఐ బాలరామస్వామి, ఏ ఆర్ ఐ, దేవేందర్, ప్రభుత్వ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి కార్యాలయంలో ఘనంగా భారత 77 వ గణతంత్ర వేడుకలు



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 26 తరంగాలు : తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి, భారత 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, అనంతరం వారి చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ... భారత దేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారని. ప్రతి సంవత్సరం జనవరి 26ను భారత గణతంత్ర దినోత్స వంగా జరుపుతారనీ. రాజ్యాంగంన్నీ దేశ పరిపాల నకు మార్చుడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారని అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాణంలో భాగస్వాములైన మహానుభావులకు కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వాలు ప్రజలు ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగాన్ని అనుసరించి దేశ భక్తి తో మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండ బాల కర్ణాకర్, కేతినేని హరీష్, వడ్డేం విజయ్, గుత్తా సీతయ్య, వనమా వాసు, వాసిరెడ్డి భాస్కరరావు, మంద వెంకట నారాయణ,సత్యవతి, పసలం వెంకటేశ్వర్లు, చం ద్ర రవి, పెనుగొండ ఉపేందర్, గడిపుడి వెంకటేశ్వర్లు, ప్యారిస్ వెంకన్న, మందపల్లి కోటేశ్వరరావు, గుడెపిన్ని నాగేశ్వరరావు, కందిబండ నరసింహారావు, నల్లమల రంజిత్, కాసాని బ్రహ్మం, మహిళా నాయకు రాళు తాడిశెట్టి స్వాతి, మందపల్లి రజిని, కామ అనిత, లావణ్య, పావని, ఘర్ రవీందర్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


# గోప తండ గ్రామ పంచాయతీ లో ఘనంగా గణతంత్ర వేడుకలు

## .సర్పంచ్ అజ్మీరా రాజేందర్ నాయక్



నర్సింహులపేట, జనవరి 26 తరంగాలు నర్సింహులపేట మండలంలోని గోప తండ గ్రామపంచాయతీ ఆవరణంలో పంచాయతీ కార్యదర్శి రబ్బానీ బేగం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ అజ్మీరా రాజేందర్ నాయక్ అధ్యక్షతన ఘనంగా 77 వ గణతంత్ర వేడుకలు నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని . ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అజ్మీరా రాజేందర్ నాయక్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం చాలా గొప్పదని భారత దేశంలో సర్వసత్తాక సామ్యవాద గణతంత్ర రాజ్యాంగ రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెల 18 రోజులు కష్టపడి రాసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను నేటి సమాజంలో యువత ముందుకు తీసుకువెళ్లాలని వారు పిలుపునిచ్చారు. దేశమంతా ఒకే విధానం రావాలని కులమత స్త్రీ పురుష భేదాలు ఉండకూడదు అని లౌకిక రాజ్య స్థాపన లక్ష్యంగా ముందుకు సాగితే సమ సమాజ స్థాపన నవనిర్మాణం జరుగుతుందని వారు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ హక్కులను గౌరవిస్తూ చదువుకొని అందరూ మంచి ఉద్యోగాలు సాధించాలని ఉన్నత రంగాలలో ఉండాలని ఈ గణతంత్ర దినోత్సవంతో మరింత ఉత్సాహంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని వారు హామీ ఇచ్చారు. గ్రామంలోని పుర ప్రముఖుల ఉపన్యాసాలతో గ్రామ చరిత్రను గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో తెలియజేయడంతో ప్రత్యేకంగా సమావేశం సంతరించుకున్నది.. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అంగన్వాడి ఆశ వర్కర్స్ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు గ్రామ యువజన సంఘాల నాయకులు రాజకీయ సంఘాల నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# గాదె ఇన్నయ్య కుటుంబాన్ని పరామర్శించిన జాగృతి అధ్యక్షురాలు కవిత



జఫర్‌గఢ్ ప్రతినిధి, జనవరి 26,(తరంగాలు ):మండలంలోని సాగరం గ్రామానికి చెందిన ప్రజాదరణ ఆశ్రమ వ్యవస్థాపకుడు, మాజీ మావోయిస్టు గాదె ఇన్నయ్య మాతృమూర్తి తేరోజమ్మ ఇటీవల మృతి చెందగా, ఆమె కుటుంబాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరామర్శించారు. ఈ సందర్భంగా ఇన్నయ్య కుటుంబ సభ్యులకు ఆమె ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాగా, ప్రస్తుతం రిమాండ్‌లో ఉన్న ఇన్నయ్య తన తల్లి అంత్యక్రియల నిమిత్తం పెరోల్?పై వచ్చి హాజరైన విషయం






తెలిసిందే. గాదె ఇన్నయ్య ఇంట విషాదం అనారోగ్యం, వయోభారంతో ఇన్నయ్య తల్లి తేరోజమ్మ జనవరి 15, 2026 రాత్రి కన్నుమూశారు.కవిత పరామర్శ ఇన్నయ్య కుటుంబానికి అండగా నిలుస్తూ కవిత వారిని పరామర్శించి ఓదార్చారు.ఇన్నయ్య అరెస్ట్ మావోయిస్టులకు మద్దతుగా వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో ఇన్నయ్యను ఎన్‌ఐఏ పోలీసులు అరెస్ట్ చేసి 14 రోజుల రిమాండ్?కు తరలించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఇన్నయ్య కుటుంబ సభ్యులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# అక్రమ రేషన్ బియ్యం దందా కు కేరాఫ్ అడ్రస్ ఆమనగల్ కనకదుర్గ రైస్ మిల్




కల్వకుర్తి,జనవరి 26, తరంగాలు ప్రతినిధి:

కల్వకుర్తి నియోజకవర్గం, ఆమనగల్ పట్టణం మేడిగడ్డ సమీపంలో ఉన్న కనకదుర్గ రైస్ మిల్లులో ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమ దందా విచ్చలవిడిగా కొనసాగుతుంది. సంబంధిత అధికారులకు ప్రతి ఒక్కరికి ముడుపులు ఇస్తున్నానని తనని ఎవరు ఏమి చేయలేరని కనకదుర్గ రైస్ మిల్ యజమాని దురుసుగా మాట్లాడుతున్నాడు. అక్రమ రేషన్ బియ్యం దందా నడుస్తుందని స్థానికులు ఫిర్యాదు చేసిన అధికారులు అటువైపు చూడడం లేదని స్థానికులు అంటున్నారు. పేదల పంపిణీకి ఉద్దేశించి ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుంది.ఈ బియ్యం లారీలల్లో డీ.సీ.ఎం.ఆటోలలో అక్రమ రేషన్ బియ్యం దందా సాగుతుంది. ఆమనగల్ రైస్ మిల్లుల ద్వారా పక్కదారి పట్టుతూ, బైట మార్కెట్?లకు చేరుస్తోందని ఆరోపణలు ఉన్నాయి.మిల్లు చుట్టూ ట్రక్కులు,లారీలు,రాత్రి సమయంలో ఇక్కడికి వచ్చి లోడ్ అయి వెళ్తున్నట్లు ఆమనగల్ స్థానికులు పేర్కొన్నారు. స్థానికులు ఈ దృశ్యాలు గమనించినట్టుగా వ్యక్తం చేస్తున్నారు.అధికారుల నిర్లక్ష్యం సివిల్ సప్లైస్, ఎన్?ఫోర్స్?మెంట్ అధికారులుచూసీచూడనట్లువ్యవహరిస్తున్నారని ఆరోపణ.ఇలాంటి దందాలు తెలంగాణ జిల్లాల్లో తరచూజరుగుతున్నాయి.నిరుపేదల రేషన్ బియ్యం ఈ దందంతో పక్కరాష్ట్రాలకు (మహారాష్ట్ర వంటివి) తరలుతోంది, ప్రభుత్వానికి




లక్షలాదినష్టంజరుగుతోంది.అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,మండల పోలీస్ స్టేషన్, సివిల్ సప్లైస్ డీ.ఓ, ఎన్?ఫోర్స్?మెంట్ అధికారులు వెంటనే కనకదుర్గ రైస్ మిల్లు పై నిగా ఉంచి తక్షణమే అక్రమ రేషన్ బియ్యాన్ని పట్టుకొని చర్యలు తీసుకోవాలని ఆమనగల్, మేడిగడ్డ ప్రజలు కోరుతున్నారు.

## టెన్త్ క్లాస్ పాస్ అయిన విద్యార్థులకు

# ప్రథమ, తృతీయ,త్రీతీయ బహుమతులు



నర్సింహులపేట, జనవరి 26 తరంగాలు నర్సింహుల పేట మండల కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ హైస్కూల్ ల్లో 77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా పదవ తరగతి

### 1994 / 95 టెన్త్ క్లాస్ బ్యాచ్

లో ప్రథమ తృతీయ. త్రీతీయ వచ్చిన విద్యార్థులకు 1994-95 టెన్త్ క్లాస్ పూర్వ విద్యార్థులు మెమెంటోలు మరియు ప్రైజ్ మనీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పూర్వ విద్యార్థి సలుగు నర్సయ్య మాట్లాడుతూ మన తల్లితండ్రుల కలలను సాకారం చేయక పోతే మన జన్మకు అర్థం లేదు. 25 సంవత్సరాలు ఎవరైతే కష్ట పడి చదువుతారో వారు 75 సంవత్సరాలు సుఖ సంతోషాలతో జీవిస్తారని, ఎవరైతే 25 సంవత్సరాలు కాలాన్ని వృదా చేస్తారో వారు, 75 సంవత్సరాలు కష్టపడాల్సి వస్తుంది అందుకే ప్రతీ విద్యార్థి కష్టపడి చదివి తమ తల్లిదండ్రుల కలలు సాకారం చెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు రామ్మోహన్ రెడ్డి ఎల్లారెడ్డి లింగమల్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినకల్ల రమేష్ 1994-95 బ్యాచ్ మిత్రులు గుండాల బిక్షం యమ్ డి మధార్,పి శ్రీనివాస్ లు పాల్గొన్నారు

# 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకటయ్య



జఫర్గడ్ ప్రతినిధి, జనవరి 26, (తరంగాలు): మండలంలోని రఘునాథపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగరవేసి , అనంతరం గ్రామ పాఠశాలలో పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్రి సుధీర్ రెడ్డి,పంచాయతీ సెక్రెటరీ రవి,ఫీల్డ్ అసిస్టెంట్ గుర్రాల అనిత,వార్డ్ మెంబర్లు, మహిళా సంఘాల లీడర్లు,గ్రామపంచాయతీ సిబ్బంది, టీచర్స్,అంగన్వాడి టీచర్స్డ ఆయాలు, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం గ్రామంలో

# ఘనంగా గణతంత్ర దినోత్సవం



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 26 తరంగాలు : ఖమ్మం జిల్లా వైరా మండలం గన్నవరం గ్రామంలో 77 వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం జనవరి 26 అమల్లోకి వచ్చిన రోజురాజ్యాంగం ద్వారా కొన్ని హక్కులను పేద పీడిత వర్గాల సమాజానికి ఈ దేశంలో అణచివేత అవమానాలకు గురవుతున్న జాతుల కోసం రాజ్యాంగంలో కొన్ని హక్కులను పొందుపరచడం జరిగింది. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును గన్నవరం గ్రామంలో వివిధ రాజకీయ పార్టీలు. ప్రజాప్రతినిధులు. ప్రజాస్వామ్యవాదులు. మానవతవాదులు. మహనీయుడు అంబేద్కర్ కి దండలేసి కొబ్బరి కాయలు కొట్టి అంబేద్కర్ చేసిన త్యాగాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ కారుమంచి యేసు ని ఆహ్వానించడం జరిగింది.భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామంటూ నినాదాలు చేశారు. కారుమంచి యేసు సర్పంచ్, శీలం వెంకట రామిరెడ్డిఉప సర్పంచ్,అబ్రహం పోస్టల్ డిపార్ట్మెంట్, పశువుల డాక్టర్,చిన్న స్కూలు హెచ్.ఎం, కారుమంచి వెంకన్న ఎమ్మార్పీ ఎస్, కొణతాలపల్లి నాగేశ్వరావు ,చెన్నా రెడ్డి, కారుమంచి శ్రీనివాసరావు (డేవిడ్), కారు మంచి యాకోబు ఆర్.ఎం.పి, కారుమంచి సుధాకర్ రావు మాజీ ఉపసర్పంచ్, కారు మంచి చంటిబాబురావు,కారుమంచి తులసి రావు,కారుమంచి మధు,బండి వెంకటి, బీసీ సంఘం నాయకులు బలవంతపు కృష్ణయ్య,కారుమంచి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం గ్రామంలో

# ఘనంగా గణతంత్ర దినోత్సవం



ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 26 తరంగాలు : ఖమ్మం జిల్లా వైరా మండలం గన్నవరం గ్రామంలో 77 వ గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం జనవరి 26 అమల్లోకి వచ్చిన రోజురాజ్యాంగం ద్వారా కొన్ని హక్కులను పేద పీడిత వర్గాల సమాజానికి ఈ దేశంలో అణచివేత అవమానాలకు గురవుతున్న జాతుల కోసం రాజ్యాంగంలో కొన్ని హక్కులను పొందుపరచడం జరిగింది. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును గన్నవరం గ్రామంలో వివిధ రాజకీయ పార్టీలు. ప్రజాప్రతినిధులు. ప్రజాస్వామ్యవాదులు. మానవతవాదులు. మహనీయుడు అంబేద్కర్ కి దండలేసి కొబ్బరికాయలు కొట్టి అంబేద్కర్ చేసిన త్యాగాన్ని కొనియాడారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ కారుమంచి యేసు ని ఆహ్వానించడం జరిగింది.భారత రా జ్యాంగాన్ని కాపాడుకుంటామంటూ నినా దాలు చేశారు. కారుమంచి యేసు సర్పంచ్, శీలం వెంకటరామిరెడ్డిఉప సర్పంచ్, అబ్రహం పోస్టల్ డిపార్ట్మెంట్, పశువుల డాక్టర్,చిన్న స్కూలు హెచ్.ఎం, కారుమంచి వెంకన్న ఎమ్మార్పీఎస్, కొణతాలపల్లి నాగేశ్వరావు ,చెన్నా రెడ్డి,కారుమంచి శ్రీనివాసరావు (డేవిడ్),కారుమంచి యాకోబు ఆర్.ఎం.పి, కారుమంచి సుధాకర్ రావు మాజీ ఉపసర్పంచ్, కారుమంచి చంటిబాబురావు, కారుమంచి తులసి రావు,కారుమంచి మధు,బండి వెంకటి, బీసీ సంఘం నాయకులు బలవంతపు కృష్ణయ్య, కారు మంచి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

తరంగాలు
Tharangalu Daily News Paper
మంగళవారం 27, జనవరి 2026

# భారతదేశ ఐక్యతకు, ప్రగతికి మూలం రాజ్యాంగం

### రిపబ్లిక్ దినోత్సవ వేడుకలలో డిసిసిబి మేకల మల్లి బాబు యాదవ్

ఖమ్మం జిల్లా బ్యూరో జనవరి 26 తరంగాలు : భారతదేశం ఐక్యత, బడుగు బలహీన వర్గాల సంక్షేమం, దేశ ప్రగతికి పునాది భారత రాజ్యాంగమని, రాజ్యాంగానికి అనుగుణంగా ప్రతి భారతీయ పౌరుడు నడుచుకోవాల్సిన అవసరం ఉందని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. కామేపల్లి మండలం కొమ్మి నేపల్లి, పండితాపురం గ్రామంలోని అంబేద్కర్ సెంటర్లో 77 వ రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ చేసి గ్రామపంచాయతీ కార్యాలయంలో, పశు వైద్యశాలలో, పిఎసిఎస్ ఆఫీసు వద్ద, రైతు వేదిక, ఉన్నత పాఠశాల లో జరిగిన రిపబ్లిక్ దినోత్సవం వేడుకలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్, పిఎసిఎస్ ధనియాకుల హనుమంతరావు మాట్లాడుతూ దేశంలోనే పౌరులందరికీ, ఆర్థిక అసమానతలు సామాజిక పరిరక్షణ బాధ్యతతో సమాన హక్కులు కల్పించడమే రాజ్యాంగ లక్ష్యం అని, కానీ స్వాతంత్రం వచ్చి దాదాపు 80 సంవత్సరాలు అవుతున్నప్పటికీ, దళితులు బడుగు కులాల పరిస్థితి మెరుగు పడకపోవడం మన దురదృష్టమని, అభివృద్ధి అంటే శాస్త్ర సాంకేతిక రంగాలలో పురోగతి మాత్రమే కాదు రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశించినట్లుగా ప్రతి వ్యక్తికి సామాజిక, ప్రాథమిక హక్కుల పరిరక్షణ హక్కు, ఆర్థిక సమానత్వం కల్పించకుండా కొంతమంది రాజ్యాంగాన్ని పెడత్రోవ పట్టిస్తున్నారని, దీనివలన ఆర్థికంగా లేనివాడు, ఇంకా లేనివాడిగా మిగిలిపోతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రజలంతా రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, పంచాయతీ కార్యదర్శి శంకర్, పిఎసిఎస్ కార్యదర్శి ముత్తయ్య, మాజీ ఉపసర్పంచ్ లు కొమ్మినేని శ్రీను, దారావత్ లాలు ధనియాకుల మాధవరావు జక్కంపూడి వెంకటేశ్వర్లు, రాంచంద్రు, మోదుగు రాము బొగ్గారపు వెంకటేశ్వర్లు, షేక్ రబ్బానీ పాషా,శీలం పుల్లయ్య బండి ఉపేందర్, పాటిబండ్ల ప్రసాద్, గుగులోత్ రవి, భూక్య నాగేంద్రబాబు,బాధవత్ నాగరాజు, మద్దినేని రమేష్ బాబు, చల్ల మల్లయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు,దేరంగుల తిరపయ్య, గుండ్ల ఏసోబు నీరుడు ఏడు కొండలు , రాయల నాగశంకర్ మంద రవి, మోదుగు ఆనందరావు గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు, సిబ్బంది, పశువైద్య సిబ్బంది, అధికారులు అనధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## కేసముద్రం మున్సిపల్ లో

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 26 తరంగాలు:77 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో గాంధీ సెంటర్ నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎండి అయూబ్ ఖాన్, చింతకుంట్ల యాద గిరి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు రఫీ ఖాన్,మాజీ ఉప్పసర్పంచ్ రఫీ,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్, చిలువేరు సమ్మయ్య గౌడ్,తారల సుధాకర్, బన్నిశెట్టి వెంకటేష్, ఎండి నవాజ్ అహ్మద్, ఎండి అలిమ్, వెలిశాల కమల్, బాధ్య, చెడుపెల్లి ఎలేందర్,పరకాల కుమార్,ప్రభు, పిల్లి రమేష్,రాజేష్, ఆగే చిన్న వెంకన్న, ముజ్జు షేక్,కళాధర్,దినేష్, ఎండి సమీర్, హరి కృష్ణ,అభిషేక్,ఎండి గౌస్, విజేందర్ రెడ్డి,షరీఫ్,తోట సుధాకర్,దాస్యం లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,

మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జనవరి.26, తరంగాలు:సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా విచ్చేసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా తెలియజేశారు. స్వతంత్ర సమరయోధులుకు సన్మానం చేసి,ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేశారు, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను





తిలకించారు, అనంతరం శాఖల ప్రగతిపై ఏర్పాటుచేసిన స్టాళ్లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు,ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్,ఎస్పీ డాక్టర్ శబరీష్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ కె.అనిల్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు అంతకు ముందు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కలెక్టరేట్ ఏ.ఓ పవన్ కుమార్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మండలవ్యాప్తంగా ఘనంగా గణతంత్ర వేడుకలు..



పాలేరు ఆర్సీ, 26 జనవరి (తరంగాలు) : కూసుమంచి మండలవ్యాప్తంగా సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని పంచాయతీ కార్యాలయాలలో జాతీయజెండా రెపరెపలాడింది. మండలకేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలలో అధికారులు హాజరై వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో తాటిపాముల జశ్వంత్ కుమార్ జాతీయజెండా ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్ జాతీయజెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, తహసీల్దార్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడు తూ.. భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత సర్వసత్తాక, సార్వభౌమదేశంగా అవతరించడానికి రాజ్యాంగం పూర్తిగా అమలైన తరువాతనే సాధ్యమైందన్నారు. రాజ్యాంగం రచించిన తరువాత పూర్తిగా అమలులోకి వచ్చిన సందర్భంగా ప్రతిసం వత్సరం జనవరి 26న వేడుకలు దేశ వ్యాప్తంగా నిర్వహిస్తామని తెలిపారు. జనవరి 26న జాతీయజెండా ఆవిష్కరించడానికి, ఆగస్టు 15 జాతీయజెండా ఎగురవేయడానికి గల తేడాను అధికారులు విడమర్చి తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నర్సింహులపేట మండల కేంద్రంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు

నవరి 26 తరంగాలుమండలం కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణంలో పంచాయతీ కార్యదర్శి కే వెంకటేశ్వర్లు తాసిల్దార్ కార్యాలయంలో రమేష్ బాబు పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ మాలోత్ సురేష్ ఎంపీడీవో ఆఫీసులో రాధిక,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దగ్గర అధ్యక్షులుఎర్ర వెంకట్రామ్ నరసయ్య హైస్కూల్లో రామ్మోహన్ రెడ్డి గాంధీ బొమ్మ సెంటర్ లో సర్పంచ్ పెద్దమముల యాకయ్య ఘనంగా గణతంత్ర వేడుకలు నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధానోత్సవం చేశారు.. ఈ సందర్భంగా తాసిల్దార్ రమేష్ బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగం చాలా గొప్పదని భారత దేశంలో సర్వసత్తాక సామ్యవాద గణతంత్ర రాజ్యాంగ రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెల 18 రోజులు కష్టపడి రాసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను నేటి సమాజంలో యువత ముందుకు తీసుకువెళ్లాలని వారు పిలుపునిచ్చారు. దేశమంతా ఒకే విధానం రావాలని కులమత స్త్రీ పురుష భేదాలు ఉండకూడదు అని లౌకిక రాజ్య స్థాపన లక్ష్యంగా ముందుకు సాగితే సమ సమాజ స్థాపన నవనిర్మాణం




జరుగుతుందని వారు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ హక్కులను గౌరవిస్తూ చదువుకొని అందరూ మంచి ఉద్యోగాలు సాధించాలని ఉన్నత రంగాలలో ఉండాలని ఈ గణతంత్ర దినోత్సవంతో మరింత ఉత్సాహంతో మండలం అభివృద్ధి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సుధాకర్ నాయక్ ఆర్ ఐ అఖిల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించిన

# కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ ..




చెన్నారావుపేట జనవరి 26 తరంగాలు చెన్నారావుపేట మండల కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా వారు జాతీయ జెండా ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలకు గణతంత్ర దినోత్సవ వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు..భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించిందని రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహానీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఆయన పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ జిల్లా కార్యదర్శి మోగిలి వెంకట్ రెడ్డి మాజీ ఎంపిపి కేతిడి వీరా రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఈర్యా నాయక్ మల్లా రెడ్డి మండల కోశాధికారి చిప్ప లక్ష్మణ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాదరపు ప్రతాప్ రెడ్డి మజ్జిక రాంబాబు అమీరొద్దీన్ మార్కెట్ డైరెక్టర్లు కోరె కుమార స్వామి చీర అశోక్ జోరు వీరయ్య గౌడ్ కుండే కుమార స్వామి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బాలు అబ్బులు నాయక్ ఉప సర్పంచ్ దొంతి శ్రీను వార్డుసభ్యులు కోలా విజయ్ లక్క రాజు ఎల్ల గౌడ్ రాజు రమేష్ చిరంజీవి అబ్బులు యువజన కాంగ్రెస్ నాయకులు వనపర్తి శోభన్ తదితరులు పాల్గొన్నారు ..


# మండలవ్యాప్తంగా ఘనంగా గణతంత్ర వేడుకలు..





పాలేరు ఆర్సీ .ఖమ్మంరూరల్, జనవరి 26 (తరంగాలు) : ఖమ్మంరూరల్ మండలం పొన్నెకల్లు గ్రామంలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని హైస్కూల్, ప్రాథమిక పాఠశాలలలో నిర్వహించిన వేడుకలలో సర్పంచ్ కోటి శ్రీను, ఉపసర్పంచ్ పెద్దపొంగు నరేష్, హాజరై మాట్లాడారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ..భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించినతరువాత సర్వసత్తాక, సార్వభౌమదేశంగా అవతరించడానికి రాజ్యాంగం పూర్తిగా అమలైన తరువాతనే సాధ్యమైందన్నారు. రాజ్యాంగం రచించిన తరువాత పూర్తిగా అమలులోకి వచ్చిన సందర్భంగా ప్రతిసంవత్సరం జనవరి 26న వేడుకలు దేశవ్యాప్తంగా నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలకు సర్పంచ్ కోటి శ్రీను ఆర్థికసాయంతో ఏర్పాటు చేసిన పాఠశాల గేటుపై బోర్డును ఈ సందర్భంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలలలో జరిగిన కార్యక్రమాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ఆటలపోటీలలో గెలుపొందిన విజేతలకు వారు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమణ, ఉపాధ్యాయులు రామక్రిష్ణ, మహిళా ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి తిలక్, గ్రామస్తులు సాధినేని సతీష్, కొత్త రవి, తేలపూడి కిషన్ రావు, గుర్రం మోహన్ రావు, వార్డు సభ్యులు, గ్రామయువకులు పెద్దపొంగు మనోజ్, వంగూరి చినరాము, మారపొంగు మధు, వంగూరి నరేష్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జనవరి.26,తరంగాలు:మహబూబాబాద్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్.. ఎమ్మెల్యే డా"భూక్యా మురళి నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనం తరం జాతీయ గీతం ఆలపించి, దేశ స్వాతంత్ర్య సమరయోధులు మరియు రాజ్యాంగ నిర్మాతలకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్,వీరితో పాటు ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లా డుతూ..భారత రాజ్యాంగం మన దేశానికి మార్గదర్శకమని, సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని పేర్కొన్నారు..రాష్ట్ర



ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలందరికీ చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

### తెలంగాణ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు సంఘం

## మండలశాఖ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు.



కల్వకుర్తి జనవరి 26 తరంగాలు ప్రతినిధి కల్వకుర్తి పట్టణ కేంద్రంలో పెంటయ్యఅధ్యక్షత 77 గణతంత్ర దినోత్సవవేడుకలు నిర్వహించినారు.తదుపరి సంఘ సభ్యులకు సమావేశంజరిగినది. అధ్యక్షులుతొలిపలుకులతోసంఘ భవనం పై పై అంతస్తు అసంపూర్తిగా ఉన్నందున దానికికల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి వినతిపత్రం ఇవ్వడంజరిగింది.అబ్దుల్ కరీం అసోసియేట్ అధ్యక్షులు.మాట్లాడుతూ తీర్మానంలో ప్రవేశపెట్టిన. సమస్యలురిటైర్ ఉద్యోగుల వారుమినహాయింపుచేసేకమ్యూటేషన్ డబ్బును15సంవత్సరాలబదులుగా.12సంవత్సరాలుకుపరిమితంచేయగలరని.రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయాలని కోరి నారు.సెప్టెంబర్ 2004 తర్వాత. మరణిం చిన ఉద్యోగుల కుటుంబాలకు వారికి మినహాయించిన 10% టెన్ పర్సెంట్ డబ్బుచెల్లించాలనికోరినారు.సిపిఎస్ విధానాన్నిరద్దుపరిచిలోఓ.పి.ఎస్.విధానాన్ని చేపట్టే ఉద్యమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘంపూర్తిబాధ్యతనుప్రకటించినారు.కృష్ణయ్య. ప్రధాన కార్యదర్శి మరియు అబ్దుల్ కరీం ఈ సమావేశంలో పాల్గొన్నారు. జయప్రదం చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేసినారు.

### గోప తండ గ్రామ పంచాయతీలో

## ఘనంగా గణతంత్ర వేడుకలు...

### సర్పంచ్ అజ్మీరా రాజేందర్ నాయక్



నర్సింహులపేట, జనవరి 26 తరంగాలు నర్సింహులపేట మండలంలోని గోప తండ గ్రామపంచాయతీ ఆవరణంలో పంచాయతీ కార్యదర్శి రబ్బానీ బేగం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ అజ్మీరా రాజేందర్ నాయక్ అధ్యక్షతన ఘనంగా 77 వ గణతంత్ర వేడుకలు నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని . ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అజ్మీరా రాజేందర్ నాయక్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం చాలా గొప్పదని భారత దేశంలో సర్వసత్తాక సామ్యవాద గణతంత్ర రాజ్యాంగ రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెల 18 రోజులు కష్టపడి రాసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను నేటి సమాజంలో యువత ముందుకు తీసుకువెళ్లాలని వారు పిలుపునిచ్చారు. దేశమంతా ఒకే విధానం రావాలని కులమత స్త్రీ పురుష భేదాలు ఉండకూడదు అని లౌకిక రాజ్య స్థాపన లక్ష్యంగా ముందుకు సాగితే సమ సమాజ స్థాపన నవనిర్మాణం జరుగుతుందని వారు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ హక్కులను గౌరవిస్తూ చదువుకొని అందరూ మంచి ఉద్యోగాలు సాధించాలని ఉన్నత రంగాలలో ఉండాలని ఈ గణతంత్ర దినో త్సవంతో మరింత ఉత్సాహంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని వారు హామీ ఇచ్చారు. గ్రామంలోని పుర ప్రముఖుల ఉపన్యాసాలతో గ్రామ చరిత్రను గణతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగిన సమావేశంలో తెలియజేయడంతో ప్రత్యేకంగా సమావేశం సంతరించుకున్నది.. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అంగన్వాడి ఆశ వర్కర్స్ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ యువజన సంఘాల నాయకులు రాజకీయ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కేసముద్రం బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### మండల ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మండల బిఆర్ఎస్ పార్టీ

కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జనవరి.26, తరంగాలు:77వ,గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా కేసముద్రం బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నజీర్ అహ్మద్,ముఖ్య నాయకులు మాట్లాడుతూ.... ఎందరో త్యాగదనుల ఫలితమే నేడు దేశ ప్రజలంతా స్వేచ్ఛ వాయువులను ఆస్వాదిస్తూ 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, కాబట్టి మనం వారిని ఎల్లప్పుడూ స్మరించుకోవాలని,వారి త్యాగఫలం ద్వారా మనం ఈరోజు ఎంతో స్వేచ్ఛగా స్వతంత్రులుగా జీవిస్తున్నామని,ఆ మహానుభావుల ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా కేసముద్రం మండల ప్రజలకు బిఆర్ఎస్ మండల పార్టీ తరఫున గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, మాజీ మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సట్ల వెంకన్న, మాజీ మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ హరీష్ నాయక్,,పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు



నాయక్,మాజీ సింగిల్ విండో డైరెక్టర్ కొనెడ్డి రవీందర్ రెడ్డి, మండల నాయకులు,కొమ్ము రాహుల్,నల్లారి కిరణ్, బిర్రు వెంకన్న,తార్ సింగ్, కాంపాటి మహేందర్, గాజగోని వీరన్న,శంకర్ నాయక్,పాయిరాల శరత్,సట్ల శ్రీను, వంగాల అశోక్,రావుల వినయ్,మాసాడి శ్రీను, పందుల సంజీవ, బుర్ర కుమార్,సాయి బానోత్ వెంకన్న, కన్నెబోయిన శ్రీను,వెంకటేశ్వర్లు,గొట్టం లక్ష్మీనారాయణ, సుభాష్, కాడబోయిన కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎం.బీ.ఏ.గార్డెన్ లోఅటహాస్యంగా మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ జన్మదిన వేడుకలు



కల్వకుర్తి.జనవరి.26 తరంగాలు ప్రతినిధి

ప్రజలతో అభిమానులతో కలిసి కేక్ కట్ చేసిన కడ్తాల్ మాజీ జడ్పిటిసి దసరత్ నాయక్కడ్తాల్ మండల కేంద్రంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ శ్రేణులుఅభిమానుల నడుమఅట హాస్యంగానిర్వహించారు.ప్రజల అభిమానులతో కలిసి కేక్ కట్ చేసిన లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు కడ్తాల్ మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్.ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ పుట్టినరోజు సందర్భంగా యువతను ప్రోత్సహిస్తూ వాలీబాల్ టోర్నమెంట్ పెట్టడం యువతలో కొత్త ఉత్సాహాన్ని నింపిందని కార్యకర్తలకు పార్టీకి అండగా ఉండే మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ అందరికీ ఆదర్శ ప్రాయుడని వారు అన్నారు. ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా సహాయ సహకారాలు అందించడం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేశారని కొని ఆడారు.రాబోయే రోజుల్లో కడ్తాల్ మండల కేంద్రంలో గులాబీ జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# దేశాన్నిప్రేమిద్దాంరాజ్యాంగాన్ని గౌరవిద్దాం

### కాంగ్రెస్ పడకల్ సర్పంచ్ అభ్యర్థి డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి.

కల్వకుర్తి.జనవరి 25 తరంగాలు ప్రతినిధి

తలకొండపల్లి మండలం పడకల్ 77వ గణతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ చేసిన గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి. అనంతరం గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలల్లో యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినజెండాఆవిష్కరణకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగామాట్లాడుతూప్రతిఒక్కరూదేశాన్నిప్రేమించాలని,అదేవిధంగా మహనీయులు మనకోసం, మన హక్కులకోసంసృష్టించినరాజ్యాంగాన్ని గౌరవిస్తూ ముందుకు సాగాలని అన్నారు ఎందరో మహనీయుల పోరాట ఫలితంగా మనకు స్వాతంత్రం వచ్చిందని, స్వతంత్ర భారతంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా బ్రతకాలని ఉద్దేశంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లాంటి మహనీయులు రాజ్యాంగాన్ని రచించి మన ముందుకు తెచ్చారని, ఫలితంగానేఈరోజుఈపాలనవ్యవస్థకొనసాగుతుందనివెల్లడించారు.భిన్నత్వం లో ఏకత్వం గా సాగే ఈ ప్రజాస్వామ్య దేశంలో భారత రాజ్యాంగ నిర్మాత అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని హక్కులను అందించారని గుర్తు చేశారు.ప్రపంచంలో ఉన్న రాజ్యాంగాలన్నింటిని క్రోడీకరించి సరళమైన, కట్టుదిట్టమైన రాజ్యాంగాన్నిఏర్పాటుచేయడంజరిగిందన్నారు. ప్రతి ఒక్కరికి హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఉండాలని, సామాజిక వాదంతో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్యం ప్రతి ఒక్కరు అనుభవించగలిగినప్పుడే సాధించిన స్వాతంత్రానికి సార్ధకత చేకూరుతుందన్నారు. మన దేశంలో స్వాతంత్ర దినోత్సవం,గణతంత్ర దినోత్సవం అతి ముఖ్యమైన పండుగలని ఆయన అన్నారు. భారతమాతను,భారతదేశాన్ని గౌరవిస్తూ ప్రతి పౌరుడు ముందుకు సాగి దేశ గౌరవాన్ని నిలబెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోపాఠశాలప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు.గ్రామ




ఉపసర్పంచ్.జినుకుంటారాఘవేందర్.గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు.గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే మా ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకే పెద్ద పీట

### ఇందిరమ్మ చీరాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ....ఎమ్మెల్యే మురళి నాయక్



మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి,జనవరి. 26, తరంగాలు:మహబూబాబాద్ మున్సిపాలిటీ నందు వీరబ్రహ్మం గారి మండపం నందు తెలంగాణ ప్రభుత్వం ఎంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ చీరలను పంపిణీ సోమవారం మహబూబాబాద్ మున్సిపాలిటీకి సంబంధించిన 15వేల ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ ....మహిళా సంక్షేమామే ధ్యేయంగా మన ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తుందని అన్నారు.ముఖ్యంగా నా మహిళ అక్క చెల్లలా కోసం ఇందిరమ్మ క్యాంటీన్ ,ఇందిరమ్మ ఇళ్లు ,ఇందిర మహిళా శక్తి ద్వారా బ్యాంకు లో వడ్డీ లేని రుణాలు ఇలా మహిళా సంఘాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు..ఇందిర. మహిళాశక్తి స్వయం సహాయక సంఘాల కోసం పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయిస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు...గ్రామీణ మహిళలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించేలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు..కావున రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటు వేసి మన అభివృద్ధికి కృషిచేయాలని కోరుతున్న ...గత పదేళ్లు గా మన తెలంగాణను అప్పుల కుప్పగా మార్చి మన మున్సిపాలిటీని గత పాలకులు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచి ఎన్నికలు వచ్చిందని కల్లిబొల్లి కథలు చెపుతూ ఓట్లు అడుగుతున్నారు.. కావున మహిళా సోదరి మునులకు ఒక్కటే చెపుతున్న మిమ్మల్ని కోటీశ్వరులు చేయాలని చూస్తున్న రేవంత్ సర్కార్ కి అండగా ఉంటారని మన మహిళా శక్తి ఏంటో మున్సిపల్ ఎన్నికల్లో చూపించాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్న.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆర్డీవో కృష్ణవేణి, ఎమ్మార్వో రాజేశ్వర్, డి ఎంసీ విజయ,కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు ,కార్యకర్తలు ,పాల్గొన్నారు.




తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper
మంగళవారం 27, జనవరి 2026

# తప్పు చేసిన వారికి శిక్ష తప్పదు



**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి-వర్ధన్నపేట మున్సిపాలిటీలో 294 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే నాగరాజు**



వర్ధన్నపేట ప్రతినిధి, జనవరి 27,తరంగాలు : అధికారాన్ని అడ్డుపెట్టుకొని తప్పు చేసిన ప్రతీ ఒక్కరికీ శిక్ష తప్పదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు.వర్ధన్నపేట మున్సిపాలిటీ కేంద్రంలో సుమారు 294 కోట్ల రూపాయల నిధులతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, సబ్ జైల్, స్పోర్ట్ స్టేడియం, సీసీ రోడ్డు, డ్రైనేజ్, పలు అభివృద్ధి పనులకు వరంగల్ ఎంపీ కడియం కావ్య , జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తో కలిసిసమాచార రెవిన్యూ, గృహ నిర్మాణాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శంకుస్థాపన చేశారు.ముందుగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కాంగ్రెస్ శ్రేణులతో కలిసి బైక్ ర్యాలీగా వెళ్లి మంత్రి పొంగులేటి ని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం ఐనవోలు మండల పరిధిలోని లింగమేరిగూడెం సర్పంచ్ దామెర యాకన్న,వార్డు మెంబర్ పెసరు రాజమ్మ, నీరటి ఎల్లయ్య మరియు వర్ధన్నపేట టౌన్ 7వ, 8వ వార్డు నుంచి బీజేపీ, బిఆర్ఎస్ పార్టీ నుంచి 50 మందిని మాజీ కౌన్సిలర్ పాలకుర్తి సుజాత సారంగపాణి మరియు పాలకుర్తి శ్రీకాంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే నాగరాజు ఆహ్వానించారు.అదే విధంగా జర్నలిస్టులకు నివేశ స్థలాలు ప్రభుత్వం తరఫున ఇప్పించాలని మంత్రి పొంగులేటి కి జర్నలిస్టులు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమాన ప్రాధాన్యతతో అమలు చేస్తూ ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పేదల సంక్షేమాన్ని విస్మరించలేదని, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పేదలకు సన్న బియ్యం, అర్హులకు కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల పేర్ల నమోదు వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు.పేద విద్యార్థుల కోసం హాస్టల్ డైట్ చార్జీలను 40 శాతం పెంచడంతో పాటు విద్యార్థినులకు కాస్మొటిక్ చార్జీలను 200 శాతం పెంచామని, విద్యా--వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రూ.200 కోట్లతో అంతర్జాతీయ స్థాయి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని అన్నారు.

ఇల్లు లేని పేదల కోసం మొదటి విడతలో రాష్ట్రవ్యాప్తంగా 4 లక్షల 20 వేల ఇండ్ల నిర్మాణానికి రూ.22,500 కోట్లు వెచ్చించి, ప్రతి ఇంటికి రూ.5 లక్షల చొప్పున మంజూరు చేశామని, వర్ధన్నపేట నియోజకవర్గానికి కూడా లబ్ధి చేకూరిందని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియగా ఏప్రిల్?లో రెండో విడతలో కూడా పార్టీలకతీతంగా ఇళ్లను మంజూరు చేస్తామని పేర్కొన్నారు.రైతులను రాజులను చేస్తామన్న మాటకు కట్టుబడి మద్దతు ధరతో పాటు బోనస్ అందిస్తున్నామని, రైతు బంధును రూ.10 వేల నుంచి రూ.12 వేలకు పెంచామని, తొమ్మిది నెలల్లో 26 లక్షల మంది రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి రూ.21 వేల కోట్ల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించిందని గుర్తు చేశారు.వర్ధన్నపేట మున్సిపాలిటీని నందనవనంగా తీర్చిదిద్దేందుకు స్థానిక ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారని ప్రశంసించిన మంత్రి, తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చే ప్రక్రియలో 100 శాతం విజయం సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారుఈ సందర్భంగా ఎంపీ కావ్య మాట్లాడుతూ...నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. అర్హులైన కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అందుతున్నాయంటే దానికి ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికే దక్కుతుందన్నారు.వర్ధన్నపేటకు మమునూర్ ఎయిర్?పోర్టు అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ కృషి ఫలితమని పేర్కొన్నారు. తాను గతంలో వైద్యురాలిగా పనిచేసిన ఏరియా ఆసుపత్రికి ఇప్పుడు సొంత భవనం నిర్మాణం జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి రూ. 1 కోటి 30 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, కాంగ్రెస్ పార్టీ మాటల ప్రభుత్వం కాదు -- చేతల ప్రభుత్వం అని స్పష్టం చేశారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయాలని ప్రజలను కోరారు. నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఎంపీ స్పష్టం చేశారఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..కొందరు దృతరాష్ట్రులు వర్ధన్నపేటలో అభివృద్ధి జరగలేదు అని మాట్లాడుతున్నారుగత పాలకులు ఈ నియోజకవర్గం పై సవతి ప్రేమ చూపారు.అన్నా అంటే నేను వున్నా అని అభివృద్ధి పనులు శ్రీను అన్నా ఇచ్చారయంగ్ ఇండియా స్కూల్, మున్సిప్ కోర్టు, స్పోర్ట్స్ స్టేడియం లాంటి పనులు శ్రీను అన్నా మంజూరు చేశారు11 తండాలను మున్సిపాలిటీ నుండి తీసి వాటిని గ్రామ పంచాయతీలుగా చేస్తాంసోషల్ మీడియాలో బిఆర్ఎస్ నాయకులు కారుకూతలు కూస్తున్నారునాటకాల రాయుడు డ్రామాలు చేస్తున్నాడు కేటిఆర్ డ్రామా రావుడ్రామా రావు ఖబడ్దార్ ఆఫీసు లో డ్రామాలు చేయటం కాదు జనంలో చేయ్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్, మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, టిపిసీసీ గల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, టౌన్ అధ్యక్షుడు మైస సురేష్, మండల పార్టీ అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జాటోతు శ్రీనివాస్ నాయక్, సమ్మెట మహేందర్ గౌడ్, పోరెడ్డి మహేందర్ రెడ్డి,మండల మహిళా అధ్యక్షురాలు మరుపట్ల అరుణ సాయికుమార్,జేబీఎం హన్మకొండ జిల్లా చైర్మన్ జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి, వర్ధన్నపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్, ఉపాధ్యక్షులు కుల్ల యాకాంతం,ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల డివిజన్ , గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు భవిష్యత్తులో నిజాయితీ గల పౌరులుగా ఎదగాలి

**ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య -అన్నారం పల్లవి మోడల్ స్కూల్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు**




పర్వతగిరి, జనవరి 26,తరంగాలు: విద్యార్థులు భవిష్యత్తులో నిజాయితీ గల పౌరులుగా ఎదిగి, తమ తల్లిదండ్రులకు, పుట్టిన ఊరికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య అన్నారు పర్వతగిరి మండలం అన్నారం గ్రామంలోని పల్లవి మోడల్ స్కూల్ లో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలిసి అన్నారం గ్రామంలో 300 అడుగుల జాతీయ జెండాలతో దేశభక్తి ర్యాలీని నిర్వహించారు. ర్యాలీ గ్రామంలోని ముఖ్య కూడళ్ల గుండా సాగుతూ గ్రామ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. ర్యాలీ మధ్యలో విద్యార్థులు రూపొందించిన దేశభక్తి పిరమిడ్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.పాఠశాలలో పల్లవి మోడల్ స్కూల్ చైర్మన్ రాచకొండ అశోక్ చారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, గుమ్మడి నర్సయ్య మాట్లాడుతూ,“దేశభక్తి అనేది మాటల్లో కాదు, మన జీవన విధానంలో కనిపించాలి. గొప్పగా బ్రతకడం డబ్బులో కాదు, నిజాయితీలో ఉందని అన్నారు.అనంతరం పాఠశాల కరెస్పాండెంట్ గంజి మహేందర్ , డైరెక్టర్లు కోటగిరి రమేష్, ఆకుల రాజు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను, రాజ్యాంగం ద్వారా లభించిన హక్కులు మరియు దేశ పౌరులుగా పాటించాల్సిన బాధ్యతలను వివరించారు. ప్రత్యేక అతిథులుగా అన్నారం గ్రామ సర్పంచ్గాడిపెల్లి మహేందర్,మెచ్చరాజుపల్లి సర్పంచ్ తూర్పాటి శంకరయ్య మాజీ సర్పంచులు బాబు, కిషన్, కృష్ణ,మాజీ ఎం.పి.టి.సి సాంబయ్య,వార్డు సభ్యులు రాజబాబు, రవి, జాలంధర్, రామకృష్ణ, నాగరాజు,గ్రామ పెద్దలు, యువకులు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకలకు మరింత ఘనత చేకూర్చారు.అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక ప్రదర్శనలు, దేశభక్తి నృత్యాలు, ప్రసంగాలు నిర్వహించగా, వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన



విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు. పల్లవి మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు దేశభక్తి భావాలను మరింత బలపరిచాయని పలువురు అభిప్రాయపడ్డారు.












printed published by Owened GADDAM NAGARAJU& Printed at arun publication at arun publicatio,HNO 51/1 indhiramma coony 1, nizampet Hyderabad RNI. NO TEL-TEL/2022/83463& published at HNO 3-123 shivanagar colony Elanda Wardhannapet warangal 506313.. telangana EDITOR:GADDAM NAGARAJU. CELL:9494923460.
Website: tharangalu.com Emalli: nagarajugaddam009@gamail com